RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి

మీకోసం

తెలుగు దినపత్రిక

ఎడిటర్: మల్లె నాగిరెడ్డి

8వ తరగతి పాఠ్యాంశంలో

## 'న్యాయవవస్థలో అవినీతి'

పాఠ్యాంశంపై తీవ్రంగా స్పందించిన సుప్రీంకోర్టు

వెంటనే తొలగిస్తామని ప్రకటించిన కేంద్రం



2లో..

ఇంటర్ పరీక్షలకు సైబరాబాద్ పోలీసుల

## పటిష్ట బందోబస్తు

ప్రత్యేక పోలీస్ బృందాలతో విద్యార్థులకు సహకారం



2లో..

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 4. సంచిక :161 | గురువారం 26 ఫిబ్రవరి 2026 | పేజీలు 8 | వెల: రూ. 1.00 | epaper.manasakshi.in



మీడియా అకాడమీ ఛైర్మన్‌గా శ్రీనివాసరెడ్డి పదవీకాలం

## పొడిగింపు

**హైదరాబాద్:,మనసాక్షి:** తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్‌గా కె. శ్రీనివాసరెడ్డి పదవీకాలం మరో రెండేళ్లు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ 24తో ఆయన పదవీకాలం ముగిసింది. దీంతో కొత్తవారిని నియమిస్తారని అంతా అనుకున్నారు కానీ ప్రభుత్వం తిరిగి శ్రీనివాసరెడ్డికే అవకాశం ఇచ్చింది. ఈ క్రమంలో మరో రెండేళ్లపాటు ఆయన పదవిలో కొనసాగనున్నారు. తన పదవీకాలం పొడిగించినందుకు ఆయన సిఎంకు కృతజ్ఞతలు తెలిపారు.

సున్నం చెరువు ఎఫ్టీఎల్ పరిధి

## 2014లోనే నిర్ణయం

హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్:,మనసాక్షి:** హైదరాబాద్ లోని మాదాపూర్ లో ఉన్న సున్నం చెరువు ఎఫ్టీఎల్ పరిధిపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు . సున్నం చెరువు ఎఫ్టీఎల్ పరిధి 2014లోనే నిర్ణయించబడిందని స్పష్టం చేశారు. ఒకసారి ఫిక్స్ చేసిన ఎఫ్‌టీఎల్ పరిమితుల్లో మార్పులు, చేర్పులు ఉండవని వెల్లడించారు రంగనాథ్.ఎఫ్‌టీఎల్ హద్దులను 5 ఎకరాలు మినహాయించి మార్చుతున్నారన్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆరోపణలు నిరాధారమని ఖండించారు. హైకోర్టు ఆదేశాల మేరకే సున్నంచేరువు ఎఫ్టీఎల్ పరిధిలో పనులు జరుగుతున్నాయని అన్నారు. సున్నం చెరువు దగ్గర గతంలో వేసిన ఫెన్సింగ్‌లో ప్రభుత్వ భూమి కలిసివున్నా, అది ఎఫ్‌టీఎల్‌కు వర్తించదని అన్నారు రంగనాథ్. చెరువు చెంత ప్రభుత్వ భూమి ఉంటే స్వాధీనం చేసుకుని పార్కులు, ప్లే ఏరియాలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు.మాదాపూర్‌లోని తమ్మిడికుంట సహా మొదటి విడతలో చేపట్టిన 6 చెరువుల దగ్గర ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుని అభివృద్ధి చేసినట్లు వెల్లడించారు రంగనాథ్. గతంలో హైడ్రా చర్యలకు సహకరించిన ఎమ్మెల్యే అకస్మాత్తుగా విమర్శలకు దిగడం ఆశ్చర్యకరమని అన్నారు.కూకట్‌పల్లి జోన్‌లో భూముల విలువ ఎక్కువగా ఉండటం వల్లే ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నాయని అన్నారు. హైడ్రాకు వచ్చిన మొత్తం ఫిర్యాదుల్లో సుమారు 40శాతం కూకట్‌పల్లి జోన్ నుంచే వచ్చాయని వెల్లడించారు.చెరువులు, నాలాలు, పార్కులు, ప్రజావసర స్థలాలు, ప్రభుత్వ భూములను కాపాడటం ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

మాన్యుఫ్యాక్చరింగ్

## పవర్‌గా తెలంగాణ



**హైదరాబాద్:,మనసాక్షి:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో బుధవారం అడోబ్ సీఈవో, తెలంగాణ రైజింగ్-2047 విజన్ బోర్డు సభ్యుడు శంతను నారాయణ్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. సీఎం నివాసంలో జరిగిన ఈ సమావేశంలో.. గ్లోబల్ ట్రెండ్స్, అవకాశాలు, గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్, గ్రీన్ ఎనర్జీ, ఉద్యోగాలపై ఏఐ ప్రభావం, స్కిల్లింగ్ అండ్ రీస్కిల్లింగ్‌కు సంబంధించిన అంశాలు, ప్రభుత్వ పరంగా చేపట్టాల్సిన చర్యలపై సీఎంతో ఆయన చర్చించారు. తెలంగాణను మాన్యుఫ్యాక్చరింగ్ పవర్‌గా తీర్చిదిద్దాలని, ఇందుకు కొన్ని ముఖ్యమైన సంస్థలను ఆకర్షించేలా ప్రణాళికలు రూపొందించాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఎకానమీపై ఏఐ రెవల్యూషన్ ప్రభావం, రాబోయే రోజుల్లో ఏఐని సమర్థంగా వినియోగించుకునే అంశాలపై శంతను నారాయణ్‌తో

సీఎం చర్చించారు. తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు నడిపించేందుకు మరింతగా సహకరించాలని ముఖ్యమంత్రి కోరారు. ఈ సందర్భంగా శంతను నారాయణ్‌కు సీఎం... శాలువా కప్పి, జ్ఞాపికతో సత్కరించారు.










2లో..

## నల్గొండ జిల్లాలో రైస్ మిల్లర్లు అరెస్ట్

## యూట్యూబర్ కోమలి ఆత్మహత్య

ప్రేమ వ్యవహారమే కారణమని అనుమానాలు



2లో..

ఇజ్రాయిల్ పార్లమెంటులో ప్రధాని మోడీ ప్రసంగం

ఉగ్రవాదంపై పోరులో

## ఇజ్రాయెల్‌కు పూర్తి అండ

**న్యూఢిల్లీ: ,మనసాక్షి:** భారత ప్రధాని నరేంద్ర మోదీ రెండు రోజుల పర్యటన నిమిత్తం ఇజ్రాయెల్ వెళ్లిన సంగతి తెలిసిందే. పర్యటనలో భాగంగా బుధవారం ఇజ్రాయెల్ పార్లమెంట్‌లో ప్రధాని మోదీ ప్రసంగించారు. ఇజ్రాయెల్ పార్లమెంట్‌లో ప్రసంగించిన తొలి భారత ప్రధాని తానేనని మోదీ అన్నారు. ఇజ్రాయెల్ పార్లమెంట్‌లో ప్రసంగం గొప్ప గౌరవంగా భావిస్తు న్నానని పేర్కొన్నారు. ఆయన తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. 'భారత్, ఇజ్రాయెల్.. ప్రాచీన నాగరికత కలిగిన దేశాలు. ఇజ్రాయె ల్‌తో 140 కోట్ల భారతీయుల స్నేహం, గౌరవం, భాగస్వామ్యం ఉంది. ఉగ్రవాదంపై పోరులో ఇజ్రాయెల్‌కు పూర్తి అండగా ఉన్నాం. ఉగ్రవాదంతో దశాబ్దాలుగా ఇబ్బంది

మిగతా 2లో





2లో..

## ఆర్థిక మూలాలు పెంచేలా చేయాలి

పశుసంవర్ధకశాఖను అభివృద్ధి పరచాలి

కొత్త ఆలోచనలతోనే పశుసంవర్ధక శాఖలో మార్పులు

బడ్జెట్ ప్రతిపాదనలు సిద్ధం చేయండి

అధికారులతో మంత్రి వాకిటి శ్రీహరి సమీక్ష

సొంత భవనాల్లో

## రెవెన్యూ కార్యాలయాలు

తహసిల్, ఆర్డీవో కార్యాలయాల నిర్మాణం

అధికారులతో సమీక్షించిన మంత్రి పొంగులేటి



2లో..

కుమ్మెర ఘటన

## మానవత్వానికే మచ్చ

దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలి

పసిపాప కుటుంబానికి కెటిఆర్ పరామర్శ

రెండు నెలల పసిగుడ్డు ప్రాణాలు తీసిన హంతకులను ప్రభుత్వం వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. మల్లన్న జాతరలో చిన్నారి తల్లి దర్శనం అడిగినందుకు ఆ పాపను పొట్టనపెట్టుకున్నారని మండిపడ్డారు.

**నాగర్‌కర్నూల్:,మనసాక్షి:** నాగర్ కర్నూల్ జిల్లాలో ఇటీవల కుమ్మెర మల్లన్న జాతరలో జరిగిన గొడవలో రెండు నెలల చిన్నారి మృతిచెందిన ఘటనలో దోషులు ఎంతటి వారైనా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ డిమాండ్ చేశారు. బాధిత కుటుంబ సభ్యులను బుధవారం కెటిఆర్ పరామర్శించారు. తమకు న్యాయం చేయాలని చిన్నారి కుటుంబ సభ్యులు ఆందోళన చేస్తున్నారు. బాధిత కుటుంబం ఆందోళన చేస్తున్న శిబిరం వద్దకి వెళ్లి వారితో మాట్లాడి ధైర్యం చెప్పారాయన. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. ఘోరాతి ఘోరమైన మానవత్వానికి మచ్చ తెచ్చే విధంగా చిన్నారిని హత్యచేశారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. రెండు నెలల పసిగుడ్డు ప్రాణాలు తీసిన హంతకులను ప్రభుత్వం వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. మల్లన్న జాతరలో చిన్నారి తల్లి దర్శనం అడిగినందుకు ఆ పాపను పొట్టనపెట్టు కున్నారని మండిపడ్డారు. దేవుడు దర్శనం అడిగిన పాపానికి.. దాడి చేసి మానవత్వానికే మచ్చ తెచ్చారని

మిగతా 2లో

## ఆర్థిక మూలాలు పెంచేలా చేయాలి

హైదరాబాద్:పాడి పరిశ్రమ పరిపూర్ణంగా ముందుకు సాగితేనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం అని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించేలా నివేదికలు తయారు చేయండని మంత్రి సూచించారు. ఆర్థికంగా ఎదిగేలా ప్రభుత్వ పథకాలను రూపొందించాలన్నారు. పశుసంవర్ధక శాఖకు సంబంధించి హర్యానా, తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాల మోడల్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పశుసంవర్ధక, పాడి పరిశ్రమలో ఏం చేస్తే సక్సెస్ అవుతామో అధ్యయనం చేయాలన్నారు. ఆరోగ్యకరమైన తెలంగాణను నిర్మిస్తేనే భవిష్యత్ బాగుంటుందని, అందుకోసం స్వచ్ఛమైన పాలు, బలమైన పోషకాలు ఉన్న చికెన్, మటన్, చేపల ఉత్పత్తి చేయాలన్నారు. ఉన్నతాధికారులు, అధికారులు సమన్వయం చేసుకుంటూ బాధ్యతతో పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయని సూచించారు. ఆర్థిక స్వావలంబన లభించే పథకాలను రూపొందించి అమలుచేద్దాం అని అన్నారు.

తెలంగాణకు ఆర్థిక మూలాలు పెంచేలా పశుసంవర్ధకశాఖను అభివృద్ధి పరచాలని మంత్రి వాకిటి శ్రీహరి అధికారులకు దిశానిర్దేశర చేశారు. . కొత్త ఆలోచనలతోనే పశుసంవర్ధక శాఖలో మార్పులు తీసుకురాగలమని మంత్రి వాకిటి శ్రీహరి ఆశాభావం వ్యక్తం చేశారు. పాడి పరిశ్రమ పరిపూర్ణంగా ముందుకు సాగితేనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని వివరించారు. బడ్జెట్‌లో నిధులు ఎన్ని కేటాయించారనేది కాకుండా ఎంతమేరకు ఖర్చు చేశామనే ఆలోచన చేసుకోవాలని మంత్రి వాకిటి శ్రీహరి సూచించారు. బ్జడెట్ లో అధిక నిధులు కేటాయించేలా నివేదికలు తయారు చేయాలని అధికారులను మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశించారు. ఆర్థికంగా ఎదిగేలా ప్రభుత్వ పథకాలను రూపొందించాలని మంత్రి సూచించారు. పశుసంవర్ధక శాఖకు సంబంధించి హర్యానా, తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాల మోడల్‌ను ఆదర్శంగా తీసుకొని రాష్ట్రంలో పథకాలను డిజైన్ చేయాలని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. పశుసంవర్ధక, పాడి పరిశ్రమలో ఏం చేస్తే సక్సెస్ అవుతామో అధ్యయనం చేయాల్సిన అవసరముందన్నారు. ఆరోగ్యకరమైన తెలంగాణను నిర్మిస్తేనే భవిష్యత్ బాగుంటుందని మంత్రి వాకిటి శ్రీహరి అభిప్రాయపడ్డారు. అందుకోసం స్వచ్ఛమైన పాలు, బలమైన పోషకాలు ఉన్న చికెన్, మటన్, చేపల ఉత్పత్తి రాష్ట్రంలో జరుగాలని మంత్రి శ్రీహరి అన్నారు. ఉన్నతాధికారులు, అధికారులు సమన్వయం చేసుకుంటూ బాధ్యతతో పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయని మంత్రి వాకిటి స్పష్టం చేశారు.పాడి రంగానికి సంబంధించి అన్ని అంశాలు బ్జడెట్‌లో పొందుపరచాలని, పాల ఉత్పత్తి, అందుకావాల్సిన మౌలిక సదుపాయాలు, ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని మంత్రి శ్రీహరి అన్నారు. పాడి పరిశ్రమ బలోపేతం, సమన్వయం కోసం ఐఏఎస్ స్థాయి అధికారిని నియమించుకోవాలని, దానివల్ల పాల ఉత్పత్తిని పెంచుకోవొచ్చని మంత్రి వాకిటి శ్రీహరి ఆశాభావం వ్యక్తం చేశారు. వెటర్నరీ సంస్థల్లో మౌలిక సదుపాయాలు, ఉద్యోగుల సంక్షేమం వంటి అంశాలకు కూడా బ్జడెట్‌లో ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. షెడ్యూల్ ప్రకారం పశు వులకు టీకాలు, ఔషధాల సరఫరా జరిగేలా, దానికి బ్జడెట్‌లో కేటాయింపులు ఉండాలని అధికారులకు మంత్రి వివరించారు. గతంలో లాగా కాకుండా పశుసంవర్ధక శాఖను బలోపేతం చేయాలని మంత్రి అధికారులకు వివరించారు. ఈసమీక్ష సమావేశంలో రాష్ట్ర డెయిరీ డెవలప్‌మెంట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, పశుసంవర్ధక, పాడిపరిశ్రమ, మత్స్య శాఖ సెక్రటరీ సురేంద్ర మోహన్ ఈంఅ, డైరెక్టర్ గోపీ, డెయిరీ డెవలంప్‌మెంట్ ఎండీ చంద్రశేఖర్ రెడ్డి, పివి నర్సింహరావు వెటర్నరీ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డా.జ్ఞానప్రకాశ్, ఉన్నతాధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సొంత భవనాల్లో రెవెన్యూ కార్యాలయాలు

హైదరాబాద్: ప్రజలకు మరింత సౌకర్యవంతమైన, పారదర్శక పరిపాలన అందించాలనే లక్ష్యంతో తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సచివాలయంలోని తన కార్యాలయంలో బుధవారం రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులతో సమిక్ష నిర్వహించిన మంత్రి పొంగులేటి అ÷–దదె భవనాల్లో కొనసాగుతున్న తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాల గురించి ఆరా తీశారు. రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థను ఆధునికీకరించి, ప్రజలకు వేగవంతమైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. మొదటి దశలో.. అద్దె భవనాల్లో కొనసాగుతున్న 60 తహసీల్దార్ కార్యాలయాలు, 5 ఆర్డీవో కార్యాలయాలకు ఆధునిక సౌకర్యాలతో శాశ్వత భవనాలు నిర్మిస్తామని వెల్లడించారు. రెండో విడతలో.. శిథిలావస్థలో ఉన్న 170 ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాలను నిర్మిస్తామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని భవనాలు ఒకే నమూనాలో, ప్రజలకు అందుబాటులో ఉండేట్లు డిజైన్ చేయనున్నట్లు తెలిపారు.

ముఖ్యమంత్రితో చర్చించి డిజైన్లకు తుది రూపు ఇస్తామని వివరించారు. తక్కువ ఖర్చుతో ప్రజలకు అత్యుత్తమ సేవలు అందేలా ఈ భవనాల నిర్మాణం ఉంటుందని పేర్కొన్నారు.

## ఇంటర్ పరీక్షలకు సైబరాబాద్ పోలీసుల పటిష్ట బందోబస్తు

**ప్రత్యేక పోలీస్ బృందాలతో విద్యార్థులకు సహకారం**

హైదరాబాద్:ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పరీక్షల నిర్వహణకు, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద ట్రాఫిక్ నియంత్రణతో పాటు ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి విద్యార్థులకు అవసరమైన సాయం అందిస్తున్నారు. జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో మొత్తం 11 పరీక్షా కేంద్రాల్లో ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ప్రతి కేంద్రం వద్ద పోలీస్ సిబ్బందిని నియమించి భద్రతా ఏర్పాట్లు చేశారు. ఆలస్యంగా వచ్చిన విద్యార్థులు లేదా తప్పుడు అడ్రస్‌తో వేరే కేంద్రానికి చేరుకున్న వారిని వెంటనే గుర్తించి, పోలీస్ వాహనాల ద్వారా సంబంధిత పరీక్షా కేంద్రాలకు చేర్చారు. ఇప్పటివరకు దాదాపు నలుగురు విద్యార్థులను సైబరాబాద్ పోలీసులు సరైన పరీక్షా కేంద్రాలకు చేర్చారు. పరీక్షల బందోబస్తును పరిశీలించేందుకు కుత్బుల్లాపూర్ ఏసీపీ బాల గంగిరెడ్డి కేంద్రాలను సందర్శించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టమైన భద్రతతో పాటు సహాయక చర్యలు కొనసాగించాలని సిబ్బందిని ఆదేశించారు. ఇంటర్ పరీక్షల సందర్భంగా పేట్‌బషీరాబాద్ ఇన్‌స్పెక్టర్ విజయ్ వర్ధన్ బందోబస్తు సిబ్బందిని సమీక్షించి, పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. పోలీసుల తక్షణ సాయానికి విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.



# కుమ్మెర ఘటన మానవత్వానికే మచ్చ



ఆగ్రహించారు. ఈ దారుణానికి పాల్పడిన వారు ఎంతటి వారైనా శిక్ష పడాల్సిందేనని హెచ్చరించారు. పసిగుడ్డు ముఖం చూసి తండ్రిని వదలిపెట్టమని ప్రాధేయపడ్డ.. వదలకుండా కాలితో ఆ పాపను తన్నితే చనిపోయింది. యూనిఫామ్‌కి విలువ లేకుండా హంతకులను కాపాడే ప్రయత్నం పోలీసులు చేస్తున్నారు. రెండు నెలల పసిగుడ్డుకు కులం తెలుసా..?, మనుషులను చిన్నచూపు చూసి దర్శనానికి రానివ్వకుండా చేయడం ఘోరం. హంతకులు ఎవరైనా.. ఏ పార్టీవారైనా కచ్చితంగా శిక్షించాల్సిందే. ఈ ఘటనకు కారణమైనా ఎనిమిది మందిని అరెస్టు చేయాల్సిందే. శిక్షపడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిందే. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ ఘటనపై స్పందించాలి. బాధిత కుటుంబానికి ప్రభుత్వం కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాల్సిందే. పొత్తిళ్లలోని పసిగుడ్డును హత్య చేసిన హంతకులను కఠినంగా శిక్షించాల్సిందే. న్యాయం జరిగేదాకా పోరాటం ఆపకండి. దుర్మార్గులను శిక్షించేదాకా వదిలిపెట్టొద్దు. ఈ ఘటనకు కారణమైనా ఎనిమిదిమందిపై హత్యానేరం మోపకపోతే శాసనసభలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీస్తాం. బాధిత కుటుంబాన్ని కంటికి రెప్పల కాపాడుకుంటాం. కులం, మతం లేదు.. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా మేం అండగా ఉంటాం' అని కేటీఆర్ భరోసా కల్పించారు.

# వెలిగొండ పూర్తి కాకుండానే రజగన్ రిబ్బన్ కట్



మార్కాపురం:జగన్ హయాంలో వెలిగొండ ప్రాజెక్టు పనులను నిర్లక్ష్యంగా వదిలేశారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వెలిగొండ పనులు పూర్తి అయ్యాయని జగన్ దొంగ మాటలు చెప్పారని ఎద్దేవా చేశారు. పనులు పూర్తికాకుండానే జగన్ రిబ్బన్ కటింగ్ చేశారని సెటైర్లు గుప్పించారు. ఇక్కడి రైతులు సాగునీరు లేకుండా అనేక ఇబ్బందులు పడ్డారని చెప్పుకొచ్చారు. వెలిగొండ ప్రాజెక్టు వల్ల మార్కాపురం జిల్లాకు అనేక లాభాలు ఉన్నాయని వివరించారు. బుధవారం మార్కాపురం జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటించారు. వెలిగొండ ప్రాజెక్టు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు భారీ బహిరంగ సభలో ప్రసంగించారు. మార్కాపురం జిల్లా ప్రజలు తనకు ఘనస్వాగతం పలికారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు వల్ల ఏపీకి పూర్వ వైభవం వస్తుందని వ్యాఖ్యానించారు. పోలవరం జిల్లా ఇస్తానని చెప్పానని.. మాట నిలబెట్టుకున్నా నని, అలాగే మార్కాపురం, మదనపల్లె జిల్లాలు ఇచ్చామని స్పష్టం చేశారు. రాష్ట్రానికి పూర్వ వైభవం రావాలంటే అందరూ సహకరించాలని కోరారు. ఏపీకి మేలు చేసేందుకే డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, తాను కలిశామని ప్రస్తావించారు. అరకు నుంచి ప్రకాశం జిల్లా వరకు కూటమిదే హవానని చెప్పుకొచ్చారు. వచ్చే ఎన్నికల్లో ఒంగోలు, మార్కాపురం జిల్లాలో నూరుశాతం స్ట్రైక్‌రేట్ ఇవ్వాలని పిలుపునిచ్చారు. మార్కాపురం జిల్లా చేస్తానని చెప్పా.. మాట నిలబెట్టుకున్నానని తెలిపారు. మదనపల్లెకు కూడా న్యాయం చేస్తానని చెప్పా.. చేశానని ప్రస్తావించారు. మూడు వరాలు ఇచ్చేందుకు మార్కాపురం వచ్చానని తెలిపారు. 1995లో మార్కాపురం ప్రజల కష్టాలు తాను చూశానని గుర్తుచేశారు. వెలిగొండ ప్రాజెక్టుతో రైతుల జీవితాలు బాగుపడతాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 2014 నుంచి 2019 మధ్య వెలిగొండ పనులను పరుగులు పెట్టించామని చెప్పారు. మార్కాపురం వెనుకబడిన ప్రాంతమని.. 1996 మార్చి 5వ తేదీన ఈ ప్రాంతానికి వచ్చానని.. ఎక్కడ చూసినా ఫ్లోరైడ్ నీళ్లు కనిపించేవని గుర్తుచేశారు. తమకు శ్రీశైలం నీళ్లు కావాలని ఆనాడు ప్రజలు అడిగారన్నారు. కృష్ణా జలాలు తీసుకొస్తానని ఆరోజు మాట ఇచ్చానని.. వెలిగొండకు ఫౌండేషన్ తానే వేశానని.. పూర్తిచేసే అవకాశం తనకే వచ్చిందని పేర్కొన్నారు. ఒట్టి మాటలు చెప్పి మోసం చేయడం తనకు రాదని చెప్పుకొచ్చారు. 2014 వరకు వెలిగొండ పనులు నత్తనడకన సాగాయని విమర్శించారు. వెలిగొండతో 4 లక్షల ఎకరాలకు పైగా సాగులోకి వస్తాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. వెలిగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్ పనులపై చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. బుధవారం దోర్నాల మండలం గంటవానిపల్లి వద్ద వెలిగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్ లైనింగ్ పనులని పరిశీలించారు. రూ.456 కోట్లతో ఫీడర్ కెనాల్ లైనింగ్ పనులు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా స్థానిక రైతులతో కలిసి ఫీడర్ కెనాల్‌లో సీఎం చంద్రబాబు తిరిగారు. స్థానికంగా ఏఏ పంటలు పండిస్తున్నారో అన్నదాతలని అడిగి తెలుసుకున్నారు. లైనింగ్ పనుల గురించి అధికారులతో చర్చించారు. వెలిగొండ ప్రాజెక్టు పనుల పురోగతిలో వేగం పెంచాలని మార్గనిర్దేశర చేశారు. లలాగే, వెలిగొండ రెండో టన్నెల్‌లో పని చేస్తున్న ఇంజనీర్స్‌తో లైవ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. టన్నెల్‌లో లైనింగ్ పనులని లైవ్‌లో పరిశీలించారు. జూన్ 15వ తేదీ నాటికి టన్నెల్‌లో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. జూన్ 15వ తేదీన వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభిస్తానని అధికారులకు సీఎం స్పష్టం చేశారు. ప్రతి సోమవారం వెలిగొండ ప్రాజెక్టు పనులపై సమీక్షిస్తానని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. మంచి చేసిన వారికి అండగా ఉంటేనే మీ జీవితాలు మారతాయి. ప్రతి విషయంలో మీకు అండగా చంద్రన్న ఉంటాడు. మార్కాపురం జిల్లాను ఉద్యానవనంగా తయారు చేస్తాం. పండ్లతోటల వల్ల రైతుల ఆదాయం బాగా పెరుగుతుంది. గతేడాది హంద్రీనీవా ప్రాజెక్టుపై దృష్టి సారించా. ఈ ఏడాది వెలిగొండపై దృష్టి పెట్టానని చంద్రబాబు అన్నారు. కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వేంపల్లె నందీశ్వరాలయంలో ప్రతిష్ట

**ప్రత్యేక పూజల్లో పాల్గొన్న వైఎస్ జగన్**

పులివెందుల: వైసిపి అధినేత వైఎస్ జగన్ రెండో రోజు పులివెందులలో పర్యటించారు. ఈ సందర్భంగా బుధవారం ఉదయం 10.30 గంటలకు వేంపల్లి మండలం నందిపల్లి నందీశ్వర ఆలయాన్ని వైఎస్ జగన్ సందర్శించారు. నందీశ్వర ఆలయంలో విగ్రహ ప్రతిష్ట సందర్భంగా ప్రత్యేక పూజలు, హోమంలో జగన్ పాల్గొన్నారు. వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆలయానికి రూ. 1.8 కోట్లు మంజూరు చేశారు. మొత్తం ఆరు కోట్ల రూపాయలతో దేవాలయ నిర్మాణం జరిగింది. ఈ కార్యక్రమం తర్వాత.. వైఎస్ జగన్ మధ్యాహ్నం నుంచి క్యాంపు కార్యాలయంలో ప్రజదర్బార్ నిర్వహించనున్నారు. అయితే దీనికి ముందుగా పులివెందుల నివాసం నుంచి బయలుదేరిన వైఎస్ జగన్? వైఎస్ రాజారెడ్డి సోదరిని పరామర్శించి, యోగక్షేమాలు తెలుసుకున్నారు.

## ఉగ్రవాదంపై పోరులో ఇజ్రాయెల్‌కు పూర్తి అండ

పడుతున్నాం. ఉగ్రవాదానికి భారత్ పూర్తి వ్యతిరేకం. శాంతిస్థాపన అనేది అంత సులువైన విషయం కాదు. ఉనికి కోసం యూదులు అనేక కష్టాలు పడ్డారు'..

ఇజ్రాయెల్‌ను గుర్తించిన 1950లోనే నేనూ జన్మించా. ఇజ్రాయెల్‌తో భారత్‌కు చరిత్రాత్మక సంబంధాలు ఉన్నాయి. ఇజ్రాయెల్ పౌరులను హమాస్ చంపడం దారుణం. ఇజ్రాయెల్ పౌరుల హత్యలను ఎట్టిపరిస్థితుల్లోనూ సమర్థించం. పాలస్తీనా సమస్యలపై స్పందించాల్సిన సమయం వచ్చింది. ఉగ్రవాదం విషయంలో ద్వంద్వ వైఖరి వీడాలి. భారత్ ఎప్పుడూ చర్చలు, శాంతినే కోరుకుంటుంది' అని అన్నారు.

ఇజ్రాయెల్ పర్యటనలో ఉన్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆ దేశ పార్లమెంటులో ఘనస్వాగతం లభించింది. ఇజ్రాయెల్ పార్లమెంటు 'నెస్సెట్'ను ఉద్దేశించి మోదీ బుధవారంనాడు ప్రసంగించారు. పార్లమెంటు హాలులోకి మోదీ ప్రవేశించగానే సభ్యులంతా లేచి నిలబడి కరతాళ ధ్వనులతో మోదీకి స్వాగతం పలికారు. 'మోదీ... మోదీ' నినాదాలు హోరెత్తించారు. సాధారణంగా అమెరికా అధ్యక్షుడు వంటి అత్యంత కీలక మిత్రదేశాల అధినేతలకు మాత్రమే దక్కే ఈ అరుదైన గౌరవం భారత ప్రధానికి దక్కడం విశేషం. నెస్సెట్ స్పీకర్ అమీర్ ఒహానా మాట్లాడుతూ, నెస్సెట్ స్పీకర్‌గా సభలో ప్రసంగించనున్న తొలి ప్రధానిని ఆహ్వానించే అవకాశం దొరకడం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. 'థాంక్యూ ప్రైమ్ మినిస్టర్ మోదీ' అంటూ హర్షాతిరేకం వ్యక్తం చేశారు.

## యూట్యూబర్ కోమలి ఆత్మహత్య

**ప్రేమ వ్యవహారమే కారణమని అనుమానాలు**



హైదరాబాద్: హైదరాబాద్ చిత్రపురి కాలనీలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. ప్రముఖ యూట్యూబర్ కోమలి ఆత్మహత్య చేసుకుంది. ఇంట్లో ఎవరూలేని సమయంలో ఆమె ఇలా బలవన్మరణానికి పాల్పడినట్టు తెలుస్తోంది. నగరంలోని ఓ ప్రముఖ కాలేజ్‌లో బీఎస్సీ చదువుతున్న కోమలి.. చిత్రపురి కాలనీలో తన బంధువుల ఇంట్లో ఉంటోంది. విశాఖపట్నానికి చెందిన కోమలి.. తక్కువ కాలంలో యూట్యూబర్‌గా మంచి పేరు సంపాదించుకుంది. కోమలి.. సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న ఓ వ్యక్తిని ప్రేమించింది. ఏడాది క్రితం ఇద్దరి మధ్య విభేదాలు రావడంతో బ్రేకప్ అయ్యింది. ఈ నేపథ్యంలో కొన్ని నెలల క్రితం కోమలి ఆత్మహత్యకు యత్నించగా.. బంధువులు కాపాడారు. ఈ మధ్య మరోసారి ఆ యువకుడితో గొడవ జరిగినట్లు సమాచారం. దీంతో మనస్తాపానికి గురైన ఆమె.. సోమవారం ఇంట్లో ఎవరూలేని సమయంలో ఉరివేసుకుంది. ఆమె తల్లి మంగళవారం రాయదుర్గం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో.. ఈ విషయం వెలుగులోకి వచ్చింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## 8వ తరగతి పాఠ్యాంశంలో 'న్యాయవవస్థలో అవినీతి'



న్యూఢిల్లీ:ఎన్‌సీఈఆర్‌టీ 8వ తరగతి పాఠ్యాంశంలో 'న్యాయవవస్థలో అవినీతి' అంశాన్ని ప్రవేశపెట్టడంపై సుప్రీంకోర్టు సీరియస్ కావడంతో కేంద్రం వెంటనే స్పందించింది. పాఠ్యాంశం లోని భాగాలను తొలగించేందుకు నిర్ణయించింది. పాఠ్యాంశంలో ఆవిధంగా వచ్చి ఉండాల్సింది కాదని, దీనికి బదులు స్ఫూర్తిదాయకమైన విషయాలను రాసి ఉండాల్సిందని కేంద్రం అభిప్రాయపడినట్టు ఉన్నత స్థాయి వర్గాలు తెలిపాయి. ఎన్‌సీఈఆర్‌టీ 8వ తరగతి పాఠ్యాంశంలో న్యాయవ్యవస్థలో అవినీతి అంశాన్ని ప్రవేశపెట్టడంపై సుప్రీంకోర్టు బుధవారంనాడు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ వ్యవహారం న్యాయవాదులు, న్యాయమూర్తులందరినీ కలవరానికి గురి చేసిందని, న్యాయవ్యవస్థ ప్రతిష్ఠకు భంగం కలిగిస్తే ఊరుకునేది లేదని, చట్టం తన పని తాను చేసుకుపోతుందని సీజేఐ సూర్యకాంత్ పేర్కొన్నారు. 'కొన్ని రోజులు ఆగండి. దీనిపై నేను సుమోటోగా విచారణ చేపడతాను' అని తెలిపారు. న్యాయవ్యవస్థలో అవినీతి గురించి 8వ తరగతి విద్యార్థులకు ఎన్‌సీఈఆర్‌టీ బోధిస్తోందని సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ సుప్రీంకోర్టు దృష్టికి తెచ్చారు. మంత్రులు, ఎమ్మెల్యేలు సహా రాజకీయ నేతలు పెద్దఎత్తున అవినీతికి పాల్పడుతుంటే ప్రభుత్వాలు ఎందుకు దాచిపెడుతున్నాయని ప్రశ్నించారు. ఎంపిక చేసి మరీ న్యాయవ్యవస్థనే నిలదీస్తున్నట్టు కనిపిస్తోందని సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి సైతం అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎన్‌సీఈఆర్‌టీ ఇటీవల న్యాయవ్యవస్థ అనే అధ్యాయాన్ని విస్తరించింది. న్యాయవ్యవస్థలో ఉన్న అవినీతి అంశాన్ని తొలిసారిగా ప్రవేశపెట్టింది.

విద్యార్థులు కేవలం సిద్ధాంత పరమైన అవగాహనకే పరిమితం కారాదని, వ్యవస్థలోని సవాళ్లు, లోపాలు, వాస్తవ పరిస్థితుల గురించి కూడా తెలుసుకోవాలనే లక్ష్యంతో ఈ మార్పులు చేసినట్టు చెబుతోంది. లక్షలాది కేసులు, విచారణలో జరుగుతున్న జాప్యం వంటి అంశాలను పాఠ్యాంశంలో ప్రస్తావించింది. అయితే పాఠ్యాంశంలో తాజా మార్పుల వల్ల చిన్నారులలో న్యాయవ్యవస్థపై ప్రతికూల భావన పెరగవచ్చనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

# నల్గొండ జిల్లాలో రైస్ మిల్లర్లు అరెస్ట్



**నల్లగొండ, ఫిబ్రవరి 25 మన సాక్షి.**

ప్రభుత్వానికి చెందిన ధాన్యాన్ని అక్రమంగా విక్రయించి సుమారు రూ.43 కోట్ల మేర నష్టం కలిగించిన ప్రధాన నిందితు లైన రైస్ మిల్ యజమానులను బుధవారం నల్లగొండ పోలీసులు అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ తెలిపారు. బుధవారం ఎస్పీ తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ కేసును తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ లిమిటెడ్నల్గొండ జిల్లా మేనేజర్ ఫిర్యాదు మేరకు నమోదు చేయడం జరిగిందని తెలిపారు .కె.శివరాం రెడ్డి, డి.ఎస్.పి నల్గొండ పర్యవేక్షణలో మూడు ప్రత్యేక బృందాలు విచారణ చేపట్టి, బుధవారం ఉదయం 11:00 గంటలకు నల్గొండ మండలంలోని దోమలపల్లి గ్రామ శివారులో నిందితులను అదుపులోకి తీసుకున్నామన్నారు. నల్గొండ పట్టణంలోని రవీంద్ర నగర్ కాలనీకి చెందిన కందుకూరి మహేందర్, కందుకూరి పద్మ ను అరెస్టు చేయగా, మాశెట్టి రాధా కృష్ణ, మేడమ్ కృష్ణమూర్తి, ఇడుకుళ్ళ దామోదర్, కందుకూరి రవి కుమార్,.బూరుగు బాలకృష్ణ లు పరార్ లో ఉన్నట్లు తెలిపారు. వీరి వద్ద నుండి నగదు రూ.1,09,000/-మూడు సెల్ ఫోన్లు బెలెనో కారు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు.నిందితులు 2022-23 రబీ సీజన్‌లో నిందితులు నల్గొండ జిల్లా పరిసర ప్రాంతాలలోని సుమాంజలి పార్ బాయిల్డ్ ప్రైవేట్ లిమిటెడ్ ఆర్జాలబావి, నల్గొండ. వరలక్ష్మి పార్ బాయిల్డ్ మిల్ చిట్యాల మనోహర ఆగ్రో ఫుడ్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ మునుగోడు ప్రభుత్వానికి కస్టమ్ మిల్లింగ్ ఒప్పందం కుదుర్చుకున్నారు. వీరిలో కందుకూరి మహేందర్ ప్రధాన పాత్రధారిగా వ్యవహరిస్తూ, ప్రభుత్వ ఏజెంట్/మర్చంట్‌గా రైతుల నుండి కనీస మద్దతు ధర ఎం ఎస్ పి కింద ఐకెపి, పిఎసిఎస్ డీఏవో, ఎండిసిఎంఎస్, ఎఫ్ పి ఓ ల ద్వారా కొనుగోలు చేసిన ప్యాడీకి సరిపడా బియ్యాన్ని ప్రభుత్వానికి అందించకుండా, కుట్రపూరితంగా ధాన్యాన్ని అక్రమంగా విక్రయించారని ఎస్పీ తెలిపారు. ఈ మూడు రైస్ మిల్లుల ద్వారా మొత్తం 13,170.061 మెట్రిక్ టన్నుల ప్రభుత్వ ధాన్యాన్ని అక్రమంగా విక్రయించి సుమారు రూ.43 కోట్ల నష్టం కలిగించినట్లు విచారణలో వెల్లడైందని తెలిపారు. వీటిలో సుమాంజలి మిల్ సుమారు రూ.22 కోట్ల నష్టంవరలక్ష్మి మిల్ సుమారు రూ.19.33 కోట్ల నష్టం, మనోహర మిల్ సుమారు రూ.1.47 కోట్ల నష్టం చేశారని ఈ కేసులో నిందితులు నేరపూరిత నమ్మక ద్రోహానికి పాల్పడి ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టినట్లు విచారణలో తెలిపగా వీరిపై నల్గొండ రూరల్, చిట్యాల, మునుగోడు పోలీస్ స్టేషన్ లలో కేసులు నమోదు చేసి రిమాండు పంపమన్నారు.పరారీలో ఉన్న నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు.ఈ కేసును నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి పర్యవేక్షణలో దర్యాప్తులో పాల్గొన్న నల్గొండ II టౌన్ సీఐ రాఘవరావు, నార్కట్‌పల్లి సీఐ నాగరాజు,నల్గొండ రూరల్ ఎస్. ఐ సైదాబాబు, మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# సమాజసేవలో ఎన్జీవోలు ముందుండాలి

## - జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట,ఫిబ్రవరి 25,మన సాక్షి:**



సమాజసేవలో ప్రతీఒక్కరు ముందుండాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచించారు.డాక్టర్స్ ఫర్ యు ఎన్జీవో సహకారంతో హెచ్సిఎల్ ఫౌండేషన్ విరాళంగా ఇచ్చిన అత్యాధునిక వైద్య పరికరాలను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూర్యాపేటలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనరల్ హాస్పిటల్ కు అత్యాధునిక పరికరాలు అందించిన హెచ్ సి ఎల్ వారికి కృతజ్ఞతలు తెలుపుతూ వారు డొనేట్ చేసిన అత్యాధునిక వైద్య పరికరాలు ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు.

ఈ పరికరాలు రోగి సంరక్షణ మరియు కార్యాచరణ సామర్థ్యాన్ని బాగా పెంచుతాయని ప్రస్తుత రోజుల్లో ప్రైవేట్ వైద్యశాలలో వైద్యం చేయించుకోలేని పేదవారికి ప్రభుత్వ ఆసుపత్రులలో అత్యధిక వైద్య పరికరాలు సమకూర్చుకోవడం వలన పేదవారికి వైద్యభారం తగ్గుతుందని తెలిపారు. ప్రభుత్వ హాస్పిటల్స్ లో కూడ ప్రైవేటు హాస్పిటల్స్ కు దీటుగా వైద్యం లభిస్తుందనే నమ్మకం ప్రతి పేదవాడికి కలుగుతుందని తెలిపారు. దీనివల్ల సుదూర ప్రాంతాలకు వెళ్లి వైద్యం చేయించుకోలేని పేదలకు ఎంతగానో ఉపయోగపడతాయని. హెచ్సిఎల్ వారి ఆలోచన వెనుకబడిన ప్రాంతాలలో ఆరోగ్య సంరక్షణ పట్ల నిబద్ధతను మరియు ప్రజారోగ్య మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి ఉపయోగపడతాయని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల అదనపు డిఎంఈ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. జయలత, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అదనపు డీఎంఈ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ పి. శ్రావణ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ హెచ్ సి ఎల్ ఫౌండేషన్ అసోసియేట్ డైరెక్టర్ సీమి సూరి, డాక్టర్ చేతన తీర్థహళ్ళి, డాక్టర్ ప్రవీణ్ కుమార్ గుప్తా తదితరులు పాల్గొన్నారు

## ఇంటర్ పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ..!

**నల్లగొండ,ఫిబ్రవరి 25,మన సాక్షి:**



నేటి నుంచి జిల్లా వ్యాప్తంగా ప్రారంభమైన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.పరీక్ష కేంద్రాల్లో సౌకర్యాల కల్పనలో రాజీ పడవద్దు అన్నారు.ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు నిర్వహించాలని జిల్లా ఇంటర్మీడియట్ అధికారికి ఆదేశాలు జారీ చేశారు.విద్యార్థుల హాజరు,పరీక్ష కేంద్రాలలో సౌకర్యాలు,తదితర అంశాలపై జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దశ్రు నాయక్ ను అడిగి తెలుసుకున్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి ,పరీక్షలు రాస్తున్న విద్యార్థులను పరిశీలించారు. విద్యార్థుల హాజరు, టాయిలెట్స్, తాగునీరు, క్లాక్ రూమ్, ప్రశ్న పత్రాలు, ఆన్సర్ షీట్ల డిపాజిట్, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు వారి వెంట తీసుకువచ్చిన పుస్తకాలు, మొబైల్ ఫోన్లు, వాచ్ ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులన్నింటిని భద్రపరచుకునేందుకు ప్రతి పరీక్ష కేంద్రం వద్ద తప్పనిసరిగా క్లాక్ రూమ్ ఏర్పాటు చేయాలని పునరుద్ఘటించారు.అలాగే అన్ని పరీక్ష కేంద్రాలలో తాగు నీటితో పాటు, విద్యార్థులకు టాయిలెట్ సౌకర్యం కల్పించాలన్నారు. పోలీస్ స్టేషన్లో నుంచి క్వశ్చన్ పేపర్లను జాగ్రత్తగా బందోబస్తుతో పాటు తీసుకురావాలని, అలాగే ఆన్సర్ సీట్లు సైతం పోలీస్ భద్రతతో డిపాజిట్ చేయాలని చెప్పారు. ఇంటర్ పరీక్షల సందర్భంగా జిల్లాలో ఎక్కడ మాల్ ప్రాక్టీస్ జరగడానికి వీలులేదని, అంతేకాక విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదన్నారు. పరీక్షలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 18004251442 నంబర్ కు ఫోన్ చేసి తెలియజేయవచ్చని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.కాగా బుధవారం నుండి ప్రారంభమైన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు మార్చి 18 వరకు జరగనున్నాయి. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్ పరీక్షలను నిర్వహించనుండగా, జిల్లా నుండి మొదటి, రెండవ సంవత్సరం జనరల్, ఒకేషనల్ కలుపుకొని 27018 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారు. మొదటి రోజు పరీక్షకు జిల్లా వ్యాప్తంగా అన్ని కేంద్రాల్లో కలుపుకొని 97 శాతం హాజరు నమోదయినట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి తెలిపారు.


## శ్రీ చెన్నకేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం



**తుర్కపల్లి,ఫిబ్రవరి 25,మన సాక్షి:**

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలోని శ్రీ చెన్నకేశవ స్వామి గుట్టపైన బుధవారం స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వేద బ్రాహ్మణులు కళ్యాణ తంతును కమనీయంగా నిర్వహించారు .అనంతరం భక్తులు అమ్మవారికి ఓడిబియ్యాన్ని సమర్పించుకొని మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పురోహితుడు అప్పల గోపాల శర్మ ,సర్పంచ్ దొమ్మాట అనురాధ బాబు దేవాలయ కమిటీ చైర్మన్ కొక్కొండ సత్తయ్య గౌడ్, ఉప సర్పంచ్ బాల్నర్సయ్య, కమిటీ సభ్యులు పలుగుల లింగయ్య, తడక బాలరాజు తోడేటి జహంగీర్ ,పలుగుల నర్సింగరావు, పోగుల నర్సింలు, హరీష్ గౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు..

## ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు



**నాగర్జునసాగర్ ,ఫిబ్రవరి 25, మన సాక్షి :**

నాగార్జునసాగర్ లో బుధవారం నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమైనాయి. ఇంటర్ పరీక్షల్లో భాగంగా మొదటి సంవత్సరం విద్యార్థులు బుధవారం నాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రంలో 313 మందికి విద్యార్థులకు గాను 304 మంది విద్యార్థులు హాజరుకాగా 9 మంది గైహాజరైనట్లుగా పరీక్షలు సూపర్డెంట్ సతీష్ చంద్ర తెలిపారు.

## పరిశుభ్రత,సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన

**తుంగతుర్తి,ఫిబ్రవరి 25, మన సాక్షి:**

తుంగతుర్తి మండల పరిధిలోని రావులపల్లి గ్రామంలో ప్రజారోగ్య పరిశుభ్రత పై పై తెలంగాణ గవర్నమెంట్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ సమాచార పౌర సంబంధాల శాఖ సమన్వయంతో గ్రామంలో పరిశుభ్రత సీజనల్ వ్యాధుల నివారణ పై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సాంస్కృతిక సారధి సూర్యాపేట జిల్లా కళాబృందం వేముల శ్రవణ్ నాయకత్వంలో ఆటపాట నాటికల రూపంలో నిర్వహించి ప్రజలకు ఆకర్షితులయ్యే విధంగా పాటల ద్వారా అర్థమయ్యే రీతిలో కళాబృందం వినిపించడం జరిగింది. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలి.. డెంగ్యూ మలేరియా నివారణ మన చేతుల్లోనే ఉంది పరిశుభ్రమైన గ్రామం సురక్షితమైన భవిష్యత్తు సీజనల్ జ్వరాలు డెంగ్యూ మలేరియా వంటి వ్యాధులు నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను సులువమైన భాషలో వివరించారు తాగునీటిని మరిగించి వాడడం చెత్తను సమయానికి పారవేయడం దోమల పెరుగుదల నివారణ చర్యలు చేపట్టడం వంటి అంశాలపై స్పష్టమైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారధి కళాబృందం సభ్యులు నెమ్మది స్రవంతి శిరీష సాయి వేణు వెన్నెల నాగరాజు ప్రియదర్శిని లక్ష్మి ప్రియాంక ఇంద్రజ పలువురు కళాకారులు అలాగే గ్రామ పంచాయతీ కార్యదర్శి సర్పంచ్, గ్రామ పెద్దలు హాజరయ్యారు.

## వికలాంగుల సంక్షేమానికి బడ్జెట్ లో అధిక నిధులు కేటాయించాలి

**సూర్యాపేట,ఫిబ్రవరి 25,మన సాక్షి:**



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ లో వికలాంగుల సంక్షేమానికి అధిక నిధులు కేటాయించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్ పి ఆర్ డి ) జిల్లా ప్రధాన కార్యదర్శి వీరబోయిన వెంకన్న డిమాండ్ చేశారు. బుధవారం వికలాంగుల హక్కుల జాతీయ వేదిక పిలుపులో భాగంగా సూర్యాపేట కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వికలాంగులకు పెంచుతామని హామీ ఇచ్చిన పింఛన్ నాలుగు వేల నుండి 6000 కు పెంచాలని కోరారు. వికలాంగులందరికీ పరికరాలు ఇవ్వాలని కోరారు. 2023వ సంవత్సరము నుండి కొత్త పింఛన్లు పెంచుతారని ఆశతో లక్షలాదిమంది వికలాంగులు ఎదురుచూస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగులను పట్టించుకోవడం లేదని ఆరోపించారు.ప్రతి గ్రామంలో వికలాంగులకు జాబు కార్డులు ఇవ్వాలన్నారు. జీవో నెంబర్ 34 ను వెంటనే అమలు చేయాలని కోరారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టరేట్ ఏవో సుదర్శన్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జాతీయ వికలాంగుల హక్కుల వేదిక (ఎన్ పి ఆర్ డి ) జిల్లా అధ్యక్షులు అర్వపల్లి లింగయ్య, నాయకులు వెలుగు వనిత,వెంపటి వెంకటేశ్వర్లు, బి ఉపేంద్ర, శైలజ, లింగయ్య, నలిని, పుల్లన్న, చిరంజీవి, ఇందిరా, రామ్ కుమార్, సోమయ్య పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేత

**తుంగతుర్తి,ఫిబ్రవరి 25, మన సాక్షి:**




తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని నూతనకల్ మండలంలోని ఎర్రపహాడ్ గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ హై స్కూల్లో చదువుతున్న 62 మంది విద్యార్థులకు అశోక చక్రవర్తి ఫౌండేషన్ అధ్యక్షుడు పసుల శైలజ - అశోక్ యాదవ్ వివాహ దినోత్సవ సందర్భంగా పరీక్ష ప్యాడ్స్, పెన్నులు ఇవ్వడం జరిగింది.అశోక చక్రవర్తి ఫౌండేషన్ అధ్యక్షుడు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అశోక్ యాదవ్. మాట్లాడుతూ విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో చదువుకొని ఎలాంటి ఒత్తిడికి గురి కాకుండా పరీక్షలు బాగా రాసి మంచి ఉత్తీర్ణత తెచ్చుకొని, ఈపాఠశాల కు , తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, గత 3 సంవత్సరాలుగా ఈ పాఠశాలలో పదవ తరగతి, విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్,పెన్నులు, పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల నిమిత్తం రవాణా సదుపాయం కల్పించడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్తయ్య,ఉపాధ్యాయులు, గ్రామ ఉపసర్పంచ్ మంగళపల్లి నారాయణ, మాజీ సర్పంచ్ గుర్రం సత్యనారాయణ, గ్రామ పెద్దలు లింగాల రామచంద్రయ్య పసుల లింగయ్య, వార్డ్ నెంబర్లు చిర్ర శ్రీనాథ్ పసుల యాదగిరి పసుల సుధాకర్ మొండికత్తి ఎల్లయ్య, జలగం గౌతమ్ ,యువ నాయకులు మొండి కత్తి పరశురాములు మద్దెల మధు అనంతల విజయ్ వల్లపు మధుసుదన్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు

**చింతపల్లి,ఫిబ్రవరి 25,మన సాక్షి:**




చింతపల్లి మండల కేంద్రంలోని స్థానిక ఆలుకా జైహింద్ రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా చింతపల్లి మోడల్ స్కూల్, కస్తూర్బా పాఠశాల ఆలూకా జైహింద్ రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న 171 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా అందులో ముగ్గురు విద్యార్థులు ఆబ్సెంట్ కాగా, 168 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. ఈ సందర్భంగా ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు సజావుగా,సాఫీగా, ప్రశాంతంగా పరీక్ష నిర్వాహన జరిగింది. పరీక్ష కేంద్రం వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు చింతపల్లి ఎస్ఐ రామ్మూర్తి ఏర్పాటు చేశారు.పరీక్ష కేంద్రాల వద్ద శాంతిభద్రతల రక్షణలో భాగంగా సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ (144 సెక్షన్) అమలు చేస్తున్నట్లు ఎస్సై స్పష్టం చేశారు. నేటినుండి మార్చి18 వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు కొనసాగనున్న వేళల్లో పై సెక్షన్లు అమ్మల్లో ఉంటాయన్నారు. ఈ పరీక్షలకు చింతపల్లి మండలంలో చీఫ్ సూపర్డెంట్ గా కె. వాసు రామ్ డిపార్ట్మెంట్ ఆఫీసర్గా బి.శ్రీధర్ వ్యవహరిస్తున్నారు.

## దమ్మశాంతి పాదయాత్రకు ఘన స్వాగతం

**చింతపల్లి,ఫిబ్రవరి 25,మన సాక్షి:**



బుద్ధ భగవాన్ పవిత్ర అస్థికలతో బౌద్ధ బిక్షులు చేపడుతున్న దమ్మ శాంతి పాదయాత్ర బుధవారం చింతపల్లి మండల పరిధిలోని ధైర్యపూరి తండాకు చేరుకుంది. ఈ సందర్భంగా ధైర్యపురి తండా గ్రామ సర్పంచ్ అనిత దాస్ నాయక్, ఆ గ్రామ గిరిజనులు, గ్రామ పెద్దలు వారికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బుద్ధ భగవాన్ ఆస్తికలకు పూలు చల్లి గిరిజనులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బుద్ధ సొసైటీ ఇండియ తెలంగాణ అధ్యక్షులు పరంధాములు మాట్లాడుతూ కర్ణాటక గుల్బర్గా విహార నుండి ఫిబ్రవరి 2 నుండి ఈ పాదయాత్ర ప్రారంభమైందన్నారు. మార్చ్ 3 వరకు నాగార్జునసాగర్ బుద్ధ వనంకు ఈ పాదయాత్ర చేరుకుంటున్నారు.ఈ సందర్భంగా బౌద్ధ బిక్షుల పాదయాత్రకు స్వాగతం పలికిన వారిలో, అంబేద్కర్ యువజన సంఘ నాయకులు,గిరిజన సంఘ నాయకులు, వార్డు సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్థానిక ఎస్సై ముత్యాల రామ్మూర్తి, బౌద్ధ బిక్షువు ల యాత్రికులకు తగిన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. .

## ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**పెన్ పహాడ్ ఫిబ్రవరి 25,మన సాక్షి:**



ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ధూపహాడ్ రైతువేదిక క్లస్టర్ పరిధిలోని రైతులందరూ రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జల్మాలకుంటలో రైతులతో మాట్లాడుతూ సర్పంచ్ జామా నాయక్ అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారి ప్రణయ్ మంగళవారం ధూపహాడ్ రైతు వేదిక క్లస్టర్ పరిధిలోని జల్మల్ కుంట , మాచారం, ధూపహాడ్, గ్రామాలలో రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేపట్టినారు, ఈ సందర్భంగా ప్రణయ్ మాట్లాడుతూ.ఈ మేరకు ఫార్మర్ రిజిస్ట్రేషన్తో ప్రతి రైతుకు ప్రత్యేకమైన 12 అంకెల నంబర్ వస్తుందన్నారు. దీనివల్ల కేంద్ర ప్రభుత్వం అందించనున్న ప్రభుత్వ పథకాలు నేరుగా రైతులకు చేరుతాయన్నారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ కోసం రైతులు పట్టాదారు పాసుబుక్, ఆధార్కార్డు జిరాక్స్అందజేయాలన్నారు.కేంద్ర ప్రభుత్వం పథకాల అమలుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ అనుసం చేయబడుతుందని, పీఎం కిసాన్ లబ్ధిదారులకు తదుపరి విడత పొందుటకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ నమోదు తప్పనిసరిగా ఉండాలని అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు( రైతు భరోసా) రుణమాఫీ, తదితర ఫార్మర్ రిజిస్ట్రేషన్ తో సంబంధం లేదు అని ఆయన తెలిపినారు, రైతులందరూ ఈ నెల 28వ తారీకు లోపల ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపినారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లూనావత్ వీరమ్మ, పంచాయితీ కార్యదర్శి భరత్, వార్డు నెంబర్ భూక్య పీక్ల, ల ఊరి వెంకన్న, భూక్య శ్రీను, దారావత్తు గుజిరి, వీరన్న ,మంచ, లూనా వత్తు మంగుతా, గోవింద్, దుబ్రా , వెంకన్న, బళ్ళు ,పీక, తదితరులు పాల్గొన్నారు.

## పది పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలి

**నల్లగొండ, ఫిబ్రవరి 25,మన సాక్షి:**



జిల్లాలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. బుధవారం జిల్లా పరిషత్ సమావేశమందిరంలో పదవ తరగతి పరీక్షలపై చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, అసిస్టెంట్ డిపార్ట్మెంట్ ఆఫీసర్లు,ప్రధానోపాధ్యాయులకు ఉద్దేశించి నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు.ఈ సంవత్సరం జిల్లాలో 19,835 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని, ఇందుకు 106 రెగ్యులర్,3 ప్రయివేట్ మొత్తం 109 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ప్రతి పరీక్షా కేంద్రంలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని,ప్రతి సెంటర్లో సిబ్బంది నియామకం, స్పెషల్ స్క్వాడ్ ఏర్పాటు చేసి కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేయాలన్నారు.ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్లు, బ్లూటూత్ పరికరాలు, పరీక్షా కేంద్రాలలోకి అనుమతించరాదని,అన్ని పరీక్ష కేంద్రాలలో లైటింగ్, ఫ్యాన్లు, బెంచ్ లు ఏర్పాటు చేసుకోవాలని, విద్యార్థులకు తాగునీటి సదుపాయం, మూత్రశాలల సౌకర్యం కల్పించాలని,
ప్రతి కేంద్రంలో మెడికల్ క్యాంపులు ఉండాలన్నారు.పరీక్షల రోజు పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి వేయడం జరుగుతుందని, సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ చట్టం అమలు చేయనున్నట్లు చెప్పారు, తహశీల్దార్లు, మున్సిపల్ అధికారులు కలిసి పరీక్షా కేంద్రాలను సందర్శించి తనిఖీలుచేయాలన్నారు.సీఎస్, డీవోలకు అందించిన మాన్యువల్ ప్రకారం విధులు నిర్వర్తించాలని అన్నారు.జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి ,జడ్పీ సీఈవో శ్రీనివాస రావు,ఉన్నారు.

# రబి ధాన్యం సేకరణకు ముందస్తు ఏర్పాట్లు చేయాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్**

**నల్లగొండ,ఫిబ్రవరి 25,మన సాక్షి:**



2025-26 రబీ ధాన్యం సేకరణకు అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లు చేయాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం అయన తన చాంబర్లో 2025-26 రబీ ధాన్యం సేకరణ పై సంబంధిత శాఖల అధికారులు ,రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో 2025-26 రబీ సీజన్‌లో సుమారు 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చే అవకాశం ఉందని, రబి ధాన్యం సేకరణలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు.రబీ సీజన్‌లో ధాన్యం అంచనా ఉత్పత్తిని దృష్టిలో ఉంచుకుని కొనుగోలు కేంద్రాల ఏర్పాటు,గన్నీ బ్యాగుల సమీకరణ, తూకం పరికరాలు, తేమ కొలిచే యంత్రాలు, మిల్లర్లతో సమన్వయం వంటి అంశాలలో ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు.ధాన్యం కొనుగోళ్లలో ఎక్కడా ఇబ్బంది పరిస్థితులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ముఖ్యంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, గన్నీ బ్యాగులు, హమాలీలు, లారీలు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు. ఈ సమావేశానికి హాజరైన నల్గొండ జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు నారాయణ, మిర్యాలగూడ రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ రైస్ మిల్లర్ల తరఫున 2025-26 రబీ సీజన్ ధాన్యం సేకరణను ప్రభుత్వానికి సహకరిస్తామని చెప్పారు.డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, పౌరసరఫరాల జిల్లా అధికారి వెంకటేశం, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ రామ్ పతి నాయక్, మార్కెటింగ్ ఎడి ఛాయాదేవి బిసిఓ పద్య నాయక్ లీగల్ మెట్రోలాజికల్ అధికారులు శ్రీనివాస్, ఆర్టీవో అధికారులు, పౌర సరఫరాల ఎన్ఫోర్స్మెంట్ డీటీలు , తదితరులు ఉన్నారు.

## ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు



**తుంగతుర్తి,ఫిబ్రవరి 25, మన సాక్షి:**

తుంగతుర్తి పట్టణంలోని పలు వీధులలో మురికి కాలువలను శుభ్రం చేస్తున్న నూతన సర్పంచ్ మండపాక సాయిబాబా పలువురు వార్డు సభ్యులు గ్రామ ప్రజలు ఈరోజు ఒకటో వార్డు గతంలో నాలుగు,6,11,13,14 వార్డులలో మురికి కాలువలను శుభ్రం చేయడం జరిగిందన్నారు. వీటితో పాటు మురికి కలలో బ్లీచింగ్ పౌడర్ దోమల ఫాగ్ మిషన్ తో పలు వీధులలో దోమల నివారణ చర్యలు చేపడుతున్నామన్నారు. గతంలో గ్రామంలో చాలా రోజుల నుండి సర్పంచులు లేక వీధులలో పరిసరాల పరిశుభ్రత లేకపోవడం మూర్కి కాలువలు శుభ్రం చేయక ఈరోజు మేము ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు అన్ని వార్డులను శుభ్రం చేస్తూ ఎన్ని నిధులు ఖర్చయినప్పటికీ పరిసరాల పరిశుభ్రతను పాటిస్తామని ప్రజలకు అవగాహన సదస్సుల ద్వారా తెలియపరుస్తూ ప్రతిరోజు వీధులలోని చెత్తాచెదారాలను డంపింగ్ యార్డులో వేస్తూ గ్రామాన్ని అని రంగాలలో అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద 163 (144 సెక్షన్) అమలు: జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్లగొండ,ఫిబ్రవరి 25,మన సాక్షి:**




జిల్లాలో నేటి నుంచి ప్రారంభమైన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. బుధవారం పట్టణ కేంద్రంలోని ప్రగతి కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని జిల్లా ఎస్పీ ఆకస్మికంగా సందర్శించి, పరీక్షల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు,పోలీస్ సిబ్బంది డ్యూటీలను స్వయంగా పరిశీలించారు.పరీక్షల పారదర్శకతకు ఎలాంటి భంగం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..పరీక్ష కేంద్రాల వద్ద భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 163 (144 సెక్షన్) అమలులో ఉంటుందని స్పష్టం చేశారు.కేంద్రాల పరిసర ప్రాంతాల్లో గుంపులుగా తిరగడం పూర్తిగా నిషేధమని హెచ్చరించారు. పరీక్షలు పూర్తి అయ్యేంత వరకు కేంద్రాల పరిధిలో జిరాక్స్ సెంటర్లు, ఇంటర్నెట్ సెంటర్లు, ఇతర అనధికార కార్యకలాపాలు నిర్వహించరాదని ఆదేశించారు. పరీక్ష సమయాల్లో సంబంధిత సెంటర్లను మూసివేయించేలా చర్యలు తీసుకోవాలని పోలీస్ సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.పరీక్ష కేంద్రాల్లో సెల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు, బ్లూటూత్ పరికరాలు తదితర ఎలక్ట్రానిక్ వస్తువులు పూర్తిగా నిషేధమని పేర్కొన్నారు. విద్యార్థులు నిబంధనలు కచ్చితంగా పాటించి, ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. ఎలాంటి అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.పరీక్షల కాలమంతా ప్రతి కేంద్రం వద్ద పోలీస్ బందోబస్తు, మొబైల్ పట్రోలింగ్, ప్రత్యేక నిఘా బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు విజయవంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో అప్రమత్తంగా పనిచేస్తుందని ఎస్పీ పేర్కొన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

**తుంగతుర్తి, ఫిబ్రవరి 25, మన సాక్షి:**

తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలోని పలు మండలాలలోని మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం ఈ నియోజకవర్గ నాయకులు గడ్డం యాదగిరి కట్ట మల్లారెడ్డి లో పత్రిక సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు మేము ఈ నియోజకవర్గంలోని పలు మండలాలలోనే ఉద్యమకారులంతా జేఏసీ ఏర్పాటు చేసి పలు విద్యార్థి సంఘాలు ఉపాధ్యాయ సంఘాలు పలు పార్టీల నాయకులతో ఉద్యమకారులను గత ప్రభుత్వం పట్టించుకోకపోవడంతోనే కేసీఆర్ కు చెక్కు పెట్టడం జరిగిందన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యమకారులను వాడుకున్నాడు తప్పఉద్యమకారులను వాడుకున్నాడు తప్ప ఎవరికి పదవులు ఇచ్చిన దాఖలాలు లేవు అన్నారు.

## నందికొండలో 8వ వార్డు పరిశీలన

**నాగార్జునసాగర్, ఫిబ్రవరి 25,మన సాక్షి :**



నందికొండ మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న సమస్యలను తెలుసుకోవటానికి బుధవారం నందికొండ మున్సిపల్ చైర్ పర్సన్ మానస స్వర్ణ ఎనిమిదవ వార్డును సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎనిమిదవ వార్డు పరిధిలోని డ్రైనేజీ వ్యవస్థను, త్రాగునీటి పైపులైన్లను, రోడ్ల పరిస్థితిని పరిశీలించారు.వార్డు పరిధిలో నెలకొని ఉన్న పరిస్థితులను సంబంధిత ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మానస స్వర్ణ మాట్లాడుతూ మున్సిపల్ చైర్ పర్సన్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డులలో నెలకొని ఉన్న సమస్యలను తెలుసుకోవడానికి వార్డు వార్డుకు వెళ్లి పరిశీలిస్తున్నానని సమస్యల పరిష్కారానికి ప్రతిపాదనలు చేస్తున్నామన్నారు. వీరితోపాటు చైర్ పర్సన్ ముఖ్య సలహాదారులు సుమన్, 8వ వార్డు కౌన్సిలర్ (బి ఆర్ ఎస్ )నకిరేకంటి రమణ సైదులు, మందశాంత తదితరులు ఉన్నారు.

## ఘనంగా పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం




**చింతపల్లి,ఫిబ్రవరి 25,మన సాక్షి:**

చింతపల్లి మండల పరిధిలోని గొడకొండ్ల వెంకటేశ్వర్ నగర్ గ్రామపంచాయతీ పరిధిలో గల ద రెయిన్బో గ్రూప్ ఆఫ్ పాఠశాలలో విద్యార్థులు బుధవారం స్వయం పరిపాలన దినోత్సవం ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఓ విద్యాశాఖ మంత్రిగా కే.శృతి, జిల్లా కలెక్టర్ గా యశస్విని, ఎమ్మెల్యేగా సాదియా, డిప్యూటీ కలెక్టర్ గా వర్ష, జిల్లా విద్యాశాఖ అధికారిగా రీతిక, మండల విద్యాశాఖ అధికారిగా సృజన, పాఠశాల డైరెక్టర్ గా శ్రావణి శ్రీ, ప్రిన్సిపాల్ గా నిహారిక, మరి కొంతమంది విద్యార్థులు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. అనంతరం గెలుపు పొందిన విధార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెయిన్బో పాఠశాల ఆకాడమిక్ డైరెక్టర్ ఖాజా నవాజ్, ప్రిన్సిపాల్ వీరేశం పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధి పనులకు శ్రీకారం

**మేడ్చల్ మల్కాజిగిరి,ఫిబ్రవరి 25, మన సాక్షి:**



కానాజీగూడ మరకత శ్రీలక్ష్మీ గణపతి దేవస్థానంలో ప్రపంచంలో అరుదైన అత్యంత విశిష్టమైన మరకతముతో మలచిన మరకత శ్రీలక్ష్మీ గణపతి స్వామి వారికి వేకువ జామున నుండే సుప్రభాత సేవ,ప్రత్యేక అర్చనలు ,32 ఔషధీకృత ద్రవ్యాలతో విశేష అభిషేకాలు, లక్ష్మీ గణపతి మూల మంత్రం, శ్రీ మహాలక్ష్మి హోమం నిర్వహించిన ఆలయ వ్యవస్థాపకులు,కార్యనిర్వహాక్కులు డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి. ఈ మేరకు వారు మాట్లాడుతూ 200 కోట్ల వ్యయం తో ఆలయ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని భక్తులు సహకరించి, ఈ బృహత్ కార్యక్రమం ను విజయవంతం చేయాలని భక్తులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆరంజ్యోతి భక్తులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత..!

**- జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్**

**మాడుగులపల్లి,ఫిబ్రవరి 25,మన సాక్షి:**





రోడ్డు ప్రమాదాల నివారణ మరియు ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు తెలంగాణ పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా మాడుగులపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో భాగంగా మాడుగుల పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రైవర్లకు ప్రత్యేకంగా ఉచిత నేత్ర పరీక్షలు చేశారు.వాహనం నడిపే సమయంలో కంటి చూపు స్పష్టంగా ఉండటం అత్యంత ముఖ్యమని దృష్టిలో ఉంచుకొని ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరంలో నిపుణులైన నేత్ర వైద్యులు డ్రైవర్ల కంటి చూపును పరీక్షించారు. దూరం, సమీప చూపు, కలర్ విజన్ పరీక్ష, కంటి ఒత్తిడి పరీక్షలు నిర్వహించారు.

రాత్రి సమయంలో వాహనం నడిపే డ్రైవర్లకు ప్రత్యేకంగా నైట్ విజన్ సమస్యలపై సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ, "డ్రైవర్‌కు కంటి చూపు సరిగా లేకపోతే అది ప్రమాదాలకు ప్రధాన కారణం అవుతుంది. ప్రతి డ్రైవర్ నిర్దిష్ట కాల వ్యవధిలో ఒకసారి అయినా కంటి పరీక్ష చేయించుకోవాలని అన్నారు.ఇది తన భద్రతతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడే చర్య" అని పేర్కొన్నారు.

ఈ ఉచిత నేత్ర పరీక్షల శిబిరానికి భారీ సంఖ్యలో ఆటో, లారీ, ట్రాక్టర్,ఇతర వాహనదారులు హాజరై పరీక్షలు చేయించుకున్నారు. రోడ్డు భద్రతలో భాగంగా భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆరోగ్య శిబిరాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాలు నివారణ గురించి మాట్లాడుతూ ముఖ్యంగా రోడ్డు భద్రత నియమాల పైన అవగాహన లోపం వల్ల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని అన్నారు. నిర్లక్ష్య డ్రైవింగ్, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్,సీట్‌బెల్ట్ వినియోగం లేకపోవడం వంటి కారణాల వల్ల జరుగుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు,ఎస్బి సీఐ రాము,మిర్యాలగూడ రూరల్ సీఐ పిఎన్డి ప్రసాద్, మాడుగులపల్లి ఎస్సై కృష్ణయ్య, డిటిఅర్బి రిటైర్ సీఐ అంజయ్య, స్థానిక ఏంపిడిఓ వంశీధర్, ఏంఆర్ఓ సరోజ పావని, సర్పంచ్ ఆరూరి నరేష్ , స్థానిక ప్రజా ప్రతినిధులు, పోలీస్ అధికారులు ప్రజలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీభవానీ రామలింగేశ్వర స్వామి ఆశీస్సులు పొందాలి


**చింతపల్లి,ఫిబ్రవరి 25,మన సాక్షి:**



ప్రతి ఒక్కరు శ్రీ శ్రీ శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి ఆశీస్సులు పొందాలని తీదేడు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి అన్నారు. బుధ వారం చింతపల్లి మండల పరిధిలోని తీదేడు ( వెంకటం పేట ) గ్రామం లోని శ్రీ శ్రీ శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి గుట్టపై వార్షిక బ్రహ్మోత్సవాల (జాతర) సందర్భంగా వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం గుట్టపై అభివృద్ధి కోసం దేవాలయం వద్ద దక్షిణ మండపం హాలుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు వందల 50 సంవత్సరాల క్రితం తీదేడు గ్రామ సమీపంలోని గుట్టపై పూర్వికులు నెలకొల్పిన శ్రీ .రామలింగేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలను ఆనాటి నుండి నేటి వరకు ప్రతి ఏట ఎంతో ఘనంగా భక్తిశ్రద్ధలతో వేలాది మంది భక్తుల నడుమ స్వామివారి బ్రహ్మోత్సవాలు జరుపుకోవడం జరుగుతుందన్నారు.అందులో భాగంగా ఈ సంవత్సరం కూడా స్వామివారి బ్రహ్మోత్సవాలు జర్పించేందుకు గుట్టపై భక్తుల రాక కోసం సర్వం సిద్ధం చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇడబోయిన వెంకటయ్య యాదవ్, ఆలయ అర్చకులు సురభి సత్యనారాయణ శర్మ ,మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి, దాసరి శ్రీనివాస్ యాదవ్,మాజీ ఉప సర్పంచ్లు ధరణిపతి రమణా రావు,ఉలుపాల శేఖర్ రెడ్డి, సోనగంటి గొవర్ధనాచారి, పి.ఏ.సి.యస్ మాజీ డైరెక్టర్ తిరుమణి పాపయ్య,గ్రామ పెద్దలు మద్రు రామారావు,మోర కిరణ్, అంకం అంజూర,తిరుమణి వెంకటయ్య,జూలురి శ్రీధర్,మద్రు శ్రీనివాసరావు,కాయితి బచ్చిరెడ్డి, మద్రు సురెందర్ రావు,జెల్ల వెంకటేశ్వర్లు,రాశిక పాండయ్య, నేలపట్ల మురళి,వీరమల్ల వెంకటయ్య, సిమర్ల శ్రీను యాదవ్,బొడ్డు యాదగిరి,రెడ్డి పరమేష్,ఇడమోని శ్రీను యాదవ్,ఉడుత శంకరయ్య,సివర్ల శంకర్,మెరిక శంకరయ్య, చింతకుంట్ల రాకేష్,వలమోని వెంకటయ్య,మెండె మల్లయ్య,సందె శంకర్,పంబాల చెన్నయ్య,సందె బిక్షం,కొన్రెడ్డి రాజు,తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య, పన్నుల పై దృష్టి

**రామసముద్రం,పిబ్రవరి 25,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండల కేంద్రంలో డిప్యూటీ ఎంపిడిఓ గఫూర్, పంచాయతీ కార్యదర్శి మునిస్వామి నాయక్ తో కలిసి బుధవారం విస్తృత పర్యటన చేశారు. బజారు వీధిలో ఇంటి ఇంటికి వెళ్లి చెత్త సేకరణ నిర్వహించి,చెంబకూరు రోడ్డులో పారిశుద్ధ్య పనులను పనులను పరిశీలించారు అనంతరం మండల కేంద్రం లో దిగువ హరిజనవాడలో పన్నుల చెల్లింపులపై ప్రజలకు అవగాహన కల్పించి ఆన్ లైన్ ద్వారా పన్నులు వసూలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ గఫూర్, పంచాయతీ కార్యదర్శి మునిస్వామి నాయక్, రెడ్డి రామయ్య, గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.

## పశువుల ఆరోగ్యం పాల నాణ్యత పై సమావేశం

**రామసముద్రం,పిబ్రవరి 25,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంలోని పెద్దకురప్పల్లె గ్రామపంచాయతీ తిరుమల రెడ్డిపల్లె గ్రామంలోని అమూల్ డైరీని బుధవారం పశువైద్యాధికారి సందర్శించి పాలఉత్పత్తి దారులు, అమూల్ డైరీ సెక్రటరీ తబ్బషు సర్దార్ బాషా, రైతులుతో సమావేశం నిర్వహించారు. పాలసేకరణ, నాణ్యత ప్రమాణాలు పశువులఆరోగ్యం పై సమీక్షించారు. ఆమె మాట్లాడుతూ పాడి రైతులు టీకాలు, పోషకాహారం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని పాలఉత్పత్తి పెంచి ఆదాయం మెరుగుపర్చుకోవాలని ప్రతి రోజు పశువులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పశు వులకు ఏవైనా సమస్యలు వస్తే మా సిబ్బంది కి తెలియజేయండి వెంటనే సిబ్బంది వచ్చి పశువులను పరీక్షించి వైద్యం అందిస్తారన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ పావని, వెటర్నరీ అసిస్టెంట్ నరేష్, అమూల్ డైరీ సెక్రటరీ సర్దార్ బాషా, రైతులు పాల్గొన్నారు.

# విద్యుత్,మంచినీరు,పరిశుభ్రత అంశాలకు ప్రథమ ప్రాధాన్యత

**పటాన్చెరు,ఫిబ్రవరి 25,మన సాక్షి:**



పటాన్చెరు నియోజకవర్గంలోని నూతనంగా ఏర్పాటైన పటాన్చెరు మరియు అమీన్పూర్ జిహెచ్ఎంసి సర్కిళ్ల పరిధిలోని ప్రతి కాలనీలో విద్యుత్, మంచి నీరు, పారిశుద్ధ్యం అంశాలకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని ఇందుకు అనుగుణంగా ఆయా శాఖల ఉన్నతాధికారులు ప్రతి రోజు క్షేత్రస్థాయిలో పర్యటించాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం పటాన్చెరు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో పటాన్చెరు, అమీన్పూర్ సర్కిల్ బల్దియా అధికారులు, హెచ్ఎండబ్ల్యూఎస్, విద్యుత్, రెవెన్యూ శాఖల అధికారులతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు సర్కిల్ల పరిధిలో గల తెల్లాపూర్, ముత్తంగి, పటాన్చెరు,జెపి కాలనీ, అమీన్పూర్, బీరంగూడ, రామచంద్రాపురం, భారతి నగర్, బొల్లారం డివిజన్లో పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాల పురోగతిపై సమీక్షించారు.రాబోయే వేసవి కాలానికి అనుగుణంగా రెండు సర్కిళ్ల పరిధిలోని ప్రతి కాలనీకి మంచినీరు ఇబ్బంది లేకుండా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. నూతన కాలనీలకు సైతం స్వచ్ఛ జలాలు అందించేలా కొత్త పైపు లైన్ నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు.విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ కోతలు లేకుండా నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. లో ఓల్టేజ్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైన పక్షంలో నూతన సబ్స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని.. ప్రభుత్వంతో చర్చించి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.పచ్చదనం పారిశుద్ధ్య అంశంపై ప్రజల నుండి ఫిర్యాదులు వస్తున్నాయని సంబంధిత అధికారులు పూర్తిస్థాయిలో పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్లు ప్రదీప్ కుమార్, జ్యోతి రెడ్డి, హెచ్ఎండబ్ల్యూఎస్ జిఎం శ్రీనివాస్, విద్యుత్ శాఖ డీఈ భాస్కరరావు, తహసిల్దార్లు వెంకటేష్, సరస్వతి, శానిటేషన్ డిఈ కృష్ణవేణి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి శాస్త్రవేత్తలు

**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 25,మన సాక్షి:**



విద్యార్థుల్లో శాస్త్ర, సాంకేతిక పరిశోధనల పట్ల చిన్ననాటి నుంచే ఆసక్తిని పెంపొందించేందుకు సైన్స్ ఫెయిర్లు ఎంతగానో దోహదపడతాయని శేరిలింగంపల్లి కార్పొరేటర్హౌగం నాగేందర్ యాదవ్ అన్నారు. బుధవారం శేరిలింగంపల్లి డివిజన్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్కౌట్స్ గైడ్స్ విద్యార్థులు నిర్వహించిన పరేడ్ అతిథులను ఆకట్టుకుంది. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి కార్పొరేటర్ మాట్లాడుతూ. మానవాళి అభివృద్ధికి ఉపయోగపడే ఆవిష్కరణలపై విద్యార్థులు దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. వసతులు ఎలా ఉన్నా, పట్టుదలతో చదివితే గొప్ప శిఖరాలను అధిరోహించవచ్చని పేర్కొన్నారు.సాధారణ పేద కుటుంబంలో జన్మించి, క్రమశిక్షణతో చదువుకుని దేశ అత్యున్నత పదవిని అధిష్టించిన డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం ప్రతి విద్యార్థికి రోల్ మోడల్ అని నాగేందర్ యాదవ్ కొనియాడారు. విద్యార్థులు ఆయనను స్ఫూర్తిగా తీసుకుని దేశ కీర్తిని చాటాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్ర రెడ్డి, మండల విద్యాధికారి వెంకటయ్య, పి.ఆర్.టి.యు టిఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సామల మహేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు బలవంత రెడ్డి, ఉదయ్ కుమారి, కరుణ, కేశవరెడ్డి విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా పతంజలి ఉచిత యోగా 8వ వార్షికోత్సవం



**శేరిలిగంపల్లి,ఫిబ్రవరి 25, మన సాక్షి**

గుల్మోహర్ పార్క్ కాలనీలోని పార్కులో గత 8 ఏళ్లుగా కొనసాగుతున్న పతంజలి ఉచిత యోగా తరగతుల వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా సుమారు 100 మంది యోగా అభ్యాసకులు, రాష్ట్ర మరియు వెస్ట్ జోన్ హైదరాబాద్ జిల్లా ప్రతినిధులు పాల్గొని హోమం, మంత్రోచ్చారణలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. వివరాలను యోగా గురువులు నూనె సురేందర్ మరియు వెంకటేష్ తెలియజేశారు.యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర భారత్ స్వాభిమాన్ సమితి సంఘటనా కార్యదర్శి నందనం కృపాకర్ మాట్లాడుతూ.. నిత్యం యోగా చేయడం వల్ల శరీరంలోని అంతర్గత మరియు బాహ్య అవయవాలు దృఢంగా మారుతాయని పేర్కొన్నారు. యోగా ద్వారా మానసిక ప్రశాంతత లభించడమే కాకుండా ఆయుష్షు పెరుగుతుందని ఆయన వివరించారు. రాబోయే 9వ వార్షికోత్సవం నాటికి వివిధ వార్డులలో కనీసం 50 యోగా తరగతులను ప్రారంభించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర పతంజలి అధ్యక్షులు శ్రీధర్, బి ఎస్ టి ఉపాధ్యక్షులు శివకుమార్, రాజేంద్ర చారి, భరత్, యోగా గురువు స్నేహ మరియు సీనియర్ అభ్యాసకులు రాజేంద్ర ప్రసాద్, సాయినాథ్, ప్రేమ్ చంద్, అన్నపూర్ణ, లక్ష్మి, గాయత్రి, విజయ, రమ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక పక్షపాతి కామ్రేడ్ రామకృష్ణా రెడ్డి వర్ధంతి



**మదనపల్లి రూరల్, ఫిబ్రవరి 25, మన సాక్షి:**

కార్మిక పక్షపాతి కామ్రేడ్ పలవలి రామకృష్ణా రెడ్డి అని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు అన్నారు. బుధవారం సిపిఎం సీనియర్ నాయకులు పలవలి రామకృష్ణా రెడ్డి వర్ధంతి సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లుతో కలసి పలవలి చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రమ జీవుల సౌభాగ్యం కమ్యూనిజం తోనే సాధ్యం అవుతుందని నమ్మి కడవరకు ఆచరించిన గొప్ప మానవతా వాది పలవలి అని కొనియాడారు. పలవలి ఆశయ సాధన కోసం కృషి చెయ్యడమే ఆయనకు మనమిచ్చే నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజేశ్వరి, మధుర వాణి, గౌరీ, గంగాదేవి, విజయ, సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్గా సాత ప్రవీణ్ కుమార్ బాధ్యతలు

**శంకర్పల్లి,ఫిబ్రవరి 25,మన సాక్షి:**



శంకర్పల్లి మున్సిపల్ కార్యాలయంలో బుధవారం సాత ప్రవీణ్ కుమార్ మున్సిపల్ చైర్మన్గా బాధ్యతలు స్వీకరించారు. మున్సిపల్ కమిషనర్ యోగేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్తో పాటు 13 మంది కౌన్సిలర్లు కూడా తమ పదవుల బాధ్యతలను అధికారికంగా చేపట్టారు. కార్యాలయం ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. నూతన చైర్మన్కు పూలదండలు, శాలువాలతో సత్కారం చేశారు. డప్పుల శబ్దాలు, శుభాకాంక్షల నినాదాలతో కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది చైర్మన్కు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. పట్టణ ప్రజలు కూడా కొత్త నాయకత్వంపై ఆశాభావం వ్యక్తం చేశారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం సాత ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. తాగునీటి సరఫరా, రోడ్ల మరమ్మతులు, కాల్వల నిర్మాణం, పారిశుద్ధ్య నిర్వహణ వంటి అంశాలపై ప్రాధాన్యతగా చర్యలు తీసుకుంటానన్నారు. ప్రతి వార్డులో సమాన అభివృద్ధి జరిగేలా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేస్తామని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజాప్రతినిధిగా పని చేస్తానని, సమస్యలు తెలుసుకోవడానికి వార్డుల వారీగా సమావేశాలు నిర్వహిస్తానని పేర్కొన్నారు. పారదర్శక పరిపాలన, సమిష్టి కృషితో శంకర్పల్లిని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే తన సంకల్పమని వెల్లడించారు. నాయకులు, ప్రజలు నూతన బృందానికి శుభాకాంక్షలు తెలుపుతూ అభివృద్ధి పనులు వేగవంతం కావాలని ఆకాంక్షించారు.

## శాస్త్రోక్తంగా శ్రీ వేంకటేశ్వరస్వామి చక్రస్నానం

**హైదరాబాద్,ఫిబ్రవరి 25,మన సాక్షి:**



తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని హైదరాబాద్ జూబ్లీహిల్స్ శ్రీవేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన బుధవారం ఉదయం చక్రస్నానం శాస్త్రోక్తంగా జరిగింది. ముందుగా ఉదయం స్వామి,అమ్మ వార్లకు, శ్రీ సుదర్శన చక్రత్తాళ్వార్లకు పల్లకీ ఉత్సవం, స్నపనతిరుమంజనం వైభవంగా నిర్వహించారు. అనంతరం ఉదయం 8 గంటలకు చక్రస్నానం ఘనంగా జరిగింది.

**ధ్వజావరోహణంతో ముగిసిన బ్రహ్మోత్సవాలు:**

శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో తొమ్మిది రోజుల పాటు జరిగిన బ్రహ్మోత్సవాలు రాత్రి ధ్వజావరోహణంతో ఘనంగా ముగిశాయి. సాయంత్రం 6 గంటలకు ఆలయంలో బంగారు తిరుచ్చి ఉత్సవం, అనంతరం ధ్వజావరోహణ ఘట్టం నిర్వహించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా మొదటిరోజు ధ్వజారోహణం తో గరుడాళ్వార్ ఆహ్వానించిన దేవతలను తిరిగి సాగనంపే కార్యక్రమమే ధ్వజావరోహణం అని అర్చకులు తెలిపారు.ఈ వాహనసేవలో టీటీడీ జూబ్లీహిల్స్ శ్రీ వేంకటేశ్వర టెంపుల్ లోకల్ అడ్వైసరీ కమిటీ ప్రెసిడెంట్ ఏ వేంకటేశ్వరా రెడ్డి,హైదరాబాద్ టీటీడీ ఎఈఓ యూ రమేష్, ఆలయ అర్చకులు, టెంపుల్ ఇన్స్పెక్టర్స్ నిరంజన్, హరికృష్ణ, మాజీ లోకల్ అడ్వైసరీ కమిటీ మెంబర్ బివి రమణారెడ్డి, పలువురు అధికారులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి ప్రధాన ధ్యేయం



**వెల్దండ,ఫిబ్రవరి 25,మన సాక్షి:**

గ్రామాన్ని ప్రాధాన్యత క్రమంలో అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడమే తమ లక్ష్యమని పెద్దాపూర్ గ్రామ సర్పంచ్ కేశమళ్ల అనూష కృష్ణ అన్నారు. బుధవారం గ్రామంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా మంజూరైన రూ. ఐదు లక్షలతో చేపట్టాలని అంతర్గత సిమెంట్ రహదారి నిర్మాణ పనులను కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కృష్ణతో కలిసి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామంలో నెలకొన్న సమస్యలు అన్నింటిని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో పరిష్కరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రసాద్ చారి, మాజీ ఎంపీటీసీ చక్రవర్తి గౌడ్, నాయకులు అంజయ్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటక ప్రాంతంగా తీగలనాగరం చెరువు..!

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్చెరు, ఫిబ్రవరి 25,మన సాక్షి :**



పటాన్చెరు నియోజకవర్గం బీరంగూడ డివిజన్ పటేల్ గూడ పరిధిలోని తీగలనాగరం చెరువును పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. చెరువు పరిధిలో ఒక కోటి 35 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఫెన్సింగ్ నిర్మాణ పనులకు బుధవారం ఉదయం ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటేల్ గూడ పరిధిలోని వివిధ కాలనీల ప్రజల సౌకర్యార్థం చెరువు అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే బండ్ పనులు పూర్తి కావడం జరిగిందని తెలిపారు. చెరువు అన్యాక్రాంతం కాకుండా ఉండేందుకు పూర్తిస్థాయిలో ఫెన్సింగ్ వేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని చెరువుల సంరక్షణకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానందం, హెచ్ఎండబ్ల్యూఎస్ ఇరిగేషన్ ఈఈ మల్లేష్, డిఈ రాజశేఖర్, ఏఈ గులాం, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రికి వచ్చి.. అనంత లోకానికి..!

**వెల్దండ,ఫిబ్రవరి 25,మన సాక్షి:**



వెల్దండ మండల కేంద్రం లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం వచ్చిన ఓ వ్యక్తి అకస్మాత్తుగా అనంత లోకాలకు వెళ్లారు. చారకొండ మండలం శేరి అప్పారెడ్డిపల్లి గ్రామానికి చెందిన అనంతరెడ్డి (80) వెల్దండ మండల కేంద్రంలోని మైసమ్మ గుడి సమీపంలో బుధవారం మృతి చెందారు. భర్త మృతిని తట్టుకోలేక రోధిస్తున్న భార్యను స్థానికులు ఓదార్చి, ఓ ప్రైవేటు వాహనం సమకూర్చి అనంతరెడ్డి భౌతిక కాయాన్ని వారి స్వగ్రామానికి తరలించామని గ్రామస్తులు ,స్థానికులు తెలిపారు.

## శేరిలింగంపల్లి చాకలి చిన్న చెరువు పై పర్యవేక్షణ

**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 25,మన సాక్షి:**



శేరిలింగంపల్లిలో చాకలి చిన్న చెరువులో నిన్న ప్రభుత్వ అధికారులు తో పాటు మాజీ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సూర్య రాథోడ్ శేరిలింగంపల్లి విలేజ్ డెవలప్మెంట్ కమిటీ గడ్డమ్ రవి యాదవ్ చెరువుపై నిన్న ప్రభుత్వ అధికారులతో చెరువులో ఉన్న అపరిశుభ్రత అందులో ఉన్న చెత్త చెదారం పరిశుభ్రతపై చెరువు కట్టపైన ట్రాక్ వాక్ నిర్మాణం గురించి. చెత్త చెదారం వల్ల చాలా దోమలు అవుతున్నాయన్నారు. దోమల రాకుండా పరిశుభ్రత చేయించాలని అధికారులను కోరడం జరిగిందన్నారు. చెరువులో ఉన్న చుట్టుపక్కల చెత్తాచెదారం వల్ల చాలా దుర్వాసన వస్తుంది. అంత పరిశుభ్రత చేయాలని. చెరువుని అంత మంచిగా చేసి చెరువుని ఒక సుందరి కరణ చేయాలని ప్రభుత్వ అధికారులను విజ్ఞప్తి చేయడం జరిగింది. చెరువు సుందరి కరణ అయితే ప్రజలు మంచి ఉంటారు చుట్టుపక్కల ప్రజల క్షేమమే తన క్షేమమని చెప్పడం జరిగింది.కాబట్టి ఆరోగ్యమే మహాభాగ్యంగా ఉండాలని కోరడం జరిగింది. ఈ పర్యవేక్షణలో తదితరులు అధికారులు పాల్గొని తనిఖీ చేశారు .

## న్యాయవాదుల పరీరక్షణ చట్టం కోసం పాదయాత్ర

**నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 25, మన సాక్షి:**




న్యాయవాదుల వృత్తి నిర్వహణలో తమ బాధ్య తలు నిర్వహిస్తున్న న్యాయ వాదుల పరిరక్షణ చట్టం వెంటనే తీసుకురావాలని డిమాండ్ చేస్తూ నారాయ ణపేట నుంచి న్యాయవాదులు చలో హైదరాబాద్ కు బుధవారం నారాయణ పేట నుంచి పాదయాత్రగా బయలు దేరారు.ఈ పాదయాత్ర జిల్లా కోర్టు ముందు నుంచి ప్రారంబించారు.ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ ఇప్పటివరకు జరిగిన దాడులలో దాదాపు 51 మంది న్యాయవాదులు బలైన కారణంగా ప్రభుత్వ పరిశీలనలో ఉన్న న్యాయ వాద పరిరక్షణ బిల్లును వెంట నే చట్టంగా మార్చాలని డిమాండ్ చేశారు. పాదయాత్రను కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్, నారా యణపేట బార్ అసోసియే షన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్, ఉపాధ్యక్షుడు కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయ వాది నందు నామాజీ,బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి ప్రారంబించారు.పాదయాత్రలో యువ న్యాయవాదులు ప్రవీణ్ నామాజీ,శ్రీకాంత్ చామకూర, సురేంద్ర చారి,వినోద్ కుమార్,రవి కుమార్,హన్మేష్, భరత్ కుమార్ మహ్మద్ రఫీ బయలు దేరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు సాలి నారా యణ పి నరసింహులు యాదవ్ ,విజయ భాస్కర్ రెడ్డి టి రామచంద్రయ్య అడ్వకేట్ ప్రవీణ్ కుమార్ నామాజీ, రవికుమార్ ,శ్రీకాంత్ చామకూర, వినోద్ కుమార్, అమిరుద్దీన్ ,క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు మెచ్చే పరిపాలనను అందించాలి

**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

**నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 25, మన సాక్షి :**




ప్రజలు మీపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించారని, ఇది మంచి అవకాశమని, ప్రజలు మెచ్చేలా ఐదు సంవత్సరాల పాటు పాలన అందించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. సర్పంచి అనేది కేవలం పదవి కాదని ఒక బాధ్యత , కర్తవ్యం అని ఆమె తెలిపారు. గ్రామాలలో మెరుగైన పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాలను ఏర్పాటు చేసి ఆదర్శ సర్పంచులుగా పేరు తెచ్చుకోవాలన్నారు. జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద గల వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రంలో ఈ నెల 23 నుంచి ప్రారంభమైన మూడో విడత సర్పంచుల ఓరియంటేషన్ శిక్షణ తరగతుల శిబిరాన్ని బుధవారం కలెక్టర్ జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ కుమార్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి మీరంతా యాక్షన్ ప్లాన్ తయారు చేయాలన్నారు. కానీ శిక్షణా తరగతుల కు చాలా మంది సర్పంచులు గైర్హాజరు కావడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. మీరంతా ప్రజా ప్రతినిధులు.. ఇలా శిక్షణ కు హాజరు కాకపోతే ఎలాగని ప్రశ్నించారు. ఏదైనా నేర్చుకుంటేనే కదా ఐదేళ్ల పాటు ప్రజలకు ఏమైనా చేయగలుగుతారు కదా అన్నారు. కానీ జాతరలు, పండగలు అని ఇలా శిక్షణ కు గైర్హాజరు కావడం సబబు కాదు అన్నారు. జిల్లాలో నేటికి చాలా గ్రామాల్లో ముఖ్యంగా మక్తల్ నియోజక వర్గంలోని గ్రామాలలో ఇంకా బహిర్భూమికి వెళ్తున్నారనీ మంత్రి కూడా చాలా సందర్భాలలో తనతో చెప్పారని ఆమె గుర్తు చేశారు.

గ్రామాల్లో ప్రజలు మరుగు దొడ్లను వినియోగించుకునేలా కొత్తగా ఎన్నికైన సర్పంచులు చైతన్యం కల్పించాలన్నారు. మరుగు దొడ్లు లేని వారికి కొత్తగా నిర్మించుకునేందుకు నిధులు ఇస్తామన్నారు. అవసరమైనతే గ్రామాలలో సామూహిక మరుగు దొడ్లను నిర్మించాలని అధికారులకు సూచించారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ కుమార్ మాట్లాడుతూ దేశ జనాభాలో 2.60 లక్షల మంది సర్పంచులు ఉన్నారని, కొత్తగా ఎన్నికైన సర్పంచులు తమ తమ గ్రామాలకు పెద్ద దిక్కులా ఉండి గ్రామాభివృద్ధికి పాటు పడాలన్నారు. ఇక పై గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఒక వాల్ పోస్టర్ పెట్టి వాటిపై చైల్డ్ హెల్ప్ లైన్, గ్రామ పోలీసు అధికారి, షీ టీమ్ నంబర్ల ను రాసి పెడతాం అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి, సీఐ శివశంకర్, ఎస్ ఐ. వెంకటేశ్వర్లు, ఆయా మండలాల ఎంపీడీవోలు, డిపివో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రాసోల్ లో భూ భారతి - భూ రీసర్వే గ్రామసభ

**కంగ్టి, ఫిబ్రవరి 25, మన సాక్షి :**

సంగారెడ్డి జిల్లా కంగ్టి మండలం రాసోల్ గ్రామంలో 26న గురువారం ఉదయం 10 గంటలకు సర్పంచ్ రోజవ్వ అధ్యక్షతన భూభారతి - భూ రీసర్వే గ్రామసభ, అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ మొహమ్మద్ ముగ్నీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి హాజరవుతున్నట్టు చెప్పారు. కావున గ్రామ రైతులు, గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తమ భూ సమస్యలను పరిష్కరించుకోవాలని అధికారులు కోరారు.

## పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు



**నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 25, మన సాక్షి:**

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష లు బుధవారం నుంచి ప్రారంభం అయిన సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎర్రగుట్ట వద్ద గల సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల, ప్రభుత్వ జూనియ ర్ కళాశాల పరీక్ష కేంద్రాలను డీఎస్పీ నల్లపు లింగయ్య ఆకస్మిక తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి పోలీసు అధికారులు సిబ్బందికి భద్రతపరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ తీరును, భద్రతా ఏర్పాట్లను ఆయన సమీక్షించారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికా కుండా ప్రశాంత వాతావ రణంలో పరీక్షలు రాసెందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తును పటిష్టంగా ఏర్పాటు చేశామని 163 బి ఎం ఎస్ ఎస్ (144) సెక్షన్ అమల్లో ఉన్నందున అనవసర గుంపులు ఏర్పడ కుండా చూడాలని, సెల్‌ఫోన్లు తదితర ఎలక్ట్రానిక్ పరికరా లను పరీక్ష కేంద్రాల్లోకి అను మతించవద్దని ఆదేశించారు.డిఎస్పితో పాటు ఎస్ఐ వెంకటేశ్వర్లు, సిబ్బంది ఉన్నారు.

## ప్రెస్ అకాడమీ చైర్మన్ పదవి పొడగింపు పై హర్షం

**నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 25, మన సాక్షి :**

తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి పదవీకాలాన్ని మరో రెండేళ్లు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని టీయూడబ్ల్యూజే (ఐజేయు) నారాయణపేట జిల్లా నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కోయిలకొండ నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి శివ శంకర్, జాతీయ కౌన్సిల్ సభ్యులు నక్క శ్రీనివాస్, రాష్ట్ర డిజిటల్ మీడియా కార్యవర్గ సభ్యులు గణప రఘు సంయుక్త ప్రకటన విడుదల చేశారు. జర్నలిజం రంగంలో సుదీర్ఘ అనుభవం కలిగిన వ్యక్తి మీడియా అకాడమీ చైర్మన్‌గా కొనసాగడం రాష్ట్రంలోని జర్నలిస్టులకు గర్వకారణమని వారు పేర్కొన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, సమస్యల పరిష్కారం, వర్కింగ్ జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ వంటి అంశాల్లో చైర్మన్‌కు పూర్తి స్థాయి అవగాహన ఉందని తెలిపారు. నిజమైన జర్నలిస్టులకు న్యాయం జరిగేలా ఆయన కృషి చేస్తారని తమకు సంపూర్ణ విశ్వాసం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వృత్తి నిబద్ధతతో పనిచేస్తున్న జర్నలిస్టులకు తగిన గుర్తింపు, సంక్షేమ పథకాలు, శిక్షణ కార్యక్రమాలు మరింత విస్తరించేందుకు ఆయన కృషి కొనసాగుతుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం మీడియా రంగ అభివృద్ధికి దోహదపడుతుందని వారు అభిప్రాయపడ్డారు.

## రిషిక ప్రియ కుటుంబ సభ్యులను సీఎం,మంత్రుల ఓదార్పు

### రూ.15 లక్షల ఆర్థిక సాయం, స్థలం మంజూరుకి హామీ

**మదనపల్లి రూరల్, ఫిబ్రవరి 25, మన సాక్షి:**



మదనపల్లె పట్టణం, నీరుగట్టువారిపల్లెకి చెందిన ఏడేళ్ల బాలిక రిషికప్రియ హత్య రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి విధితమే. ఈ నేపథ్యంలో బాలిక తల్లిదండ్రులు బుధవారం అమరావతిలో మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ బాషా,తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబుతోపాటు ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. ముఖ్యమంత్రి బాధిత కుటుంబాన్ని పరామర్శించి 15 లక్షల రూపాయలు ఆర్థిక సాయంతో పాటు,ఇంటి స్థలము మంజూరు చేసి ఇంటి నిర్మాణానికి సహకారం అందిస్తామని బాధిత కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చేందుకు ఆమీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే షాజహాన్ బాషా తెలిపారు. రిషిక ప్రియా ఘటన చాలా బాధాకరమని,ఆరోజు తాను అసెంబ్లీలో ఉండి ప్రతిక్షణం వారి తల్లిదండ్రులతో హోంమంత్రి అనిత,విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబుతో మాట్లాడించి,బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చి నేడు బాధిత కుటుంబాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో కలిపించి ఇచ్చిన మాట ప్రకారం వారి కుటుంబానికి అండగా ఉన్నామని భరోసా కల్పించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులను తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు హోంమంత్రి అనిత,రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ వద్దకు తీసుకెళ్లారు. ఘటన జరిగిన రోజు శ్రీరామ్ చినబాబు పూర్తిస్థాయిలో అండగా నిలిచిన విషయాన్ని చిన్నారి కుటుంబ సభ్యులు మంత్రులకు వివరించగా ప్రత్యేకంగా ప్రశంసించారు. ధైర్యంగా ఉండాలని మీ కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటామని మంత్రులు హామీ ఇచ్చారు.

## తాగునీటి సమస్యకు పరిష్కారం


**ఆమనగల్లు,ఫిబ్రవరి 25,మన సాక్షి:**



ఆమనగల్లు మండలంలోని మేడిగడ్డ తాండలో బుధవారము తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు నూతన బోరు బావి కి సర్పంచ్ రాజేశ్వరి ఉప సర్పంచ్ విజయ్ రాథోడ్ కలిసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో 5 లక్షల రూపాయల నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. ప్రజలకు తాగునీటి సమస్య ఉందని రానున్నది వేసవికాలం కావున తాండ ప్రజలకు ఇబ్బంది కలగకుండా బోరు వేయడం జరిగిందని తెలిపారు. తాండ ప్రజలు ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు మల్లేష్, దేవేందర్, తావుర్య,జయందర్,సితి,భారతి మణిపాల్,ప్రేమలత హన్మ,మాజీ ప్రజా ప్రతినిధులు మాజీ ఎంపీపీ అనిత విజయ్,మాజీ సర్పంచ్ అంబర్ సింగ్,మాజీ ఉపసర్పంచ్ మల్లేష్,మాజీ ఎంపీటీసీ పరమేష్, తాండ నాయక్ రవీందర్,ఎల్ఐసి పాండుడిల్లర్ కృష్ణ,హరిలాల్, కిషన్,రాజ్ కుమార్,భాస్కర్, హేమ,నరేష్, రవి,శంకర్,రఘు,లు పాల్గొన్నారు

## ఇంటర్ పరీక్షల్లో పొరపాట్లు జరగనియొద్దు..!

**నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 25, మన సాక్షి:**



ఇంటర్ పరీక్షలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వొద్దని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. బుధవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని శ్రీవేద సరస్వతి జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా బుధవారం ఇంటర్మీ డియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం అయ్యాయి. ఈ పరీక్షలకు నిర్వహణ కు గాను అధికారులు జిల్లాలో మొత్తం 15 పరీక్షా కేంద్రాలను అధికా రులు ఏర్పాటు చేశారు. బుధ వారం కలెక్టర్ పట్టణంలోని కూరగాయల మార్కెట్ రోడ్ మార్గంలోని వేద సరస్వతి జూనియర్ కళాశాలపరీక్ష కేంద్రాన్ని పరిశీలించి ఎంత మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నారని?, ఎంతమంది గైర్హాజరు అయ్యారని ఆ కళా శాల ప్రిన్సిపల్ నడిమింటి శేషమ్మ ను అడిగి తెలుసుకు న్నారు. తొలి రోజు ఎవరైనా 9:05 నిముషాల తర్వాత కేంద్రానికి వచ్చారా ? అని ప్రశ్నించగా ఎవరూ రాలేదని అందరూ నిర్ణీత సమయం లోనే వచ్చారని ప్రిన్సిపల్ తెలిపారు. విద్యార్థులకు తాగునీటి వసతి కల్పించా రా? లేదా? సీసీ కెమోరాలను ఏర్పాటు చేశారా? ఎన్ని కెమో రాలను అమర్చారని అడిగి తెలుసుకున్నారు. తర్వాత కేంద్రంలోని గదులకు వెళ్ళి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. పరీక్షలను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పగడ్బందీగా నిర్వ హించాలని అధికారులను ఆదేశించారు.

## పోర్లు దండాలతోనైనా ప్రభుత్వానికి కనువిప్పు కలగాలి

**మదనపల్లి రూరల్, ఫిబ్రవరి 25, మన సాక్షి:**



తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం రెండు రోజులుగా ఐసిడిఎస్ ప్రాజెక్టుల వద్ద రిలే నిరాహార దీక్షలు చేసిన ప్రభుత్వం నిమ్మకు నీరుతున్నట్లు వ్యవహరి స్తుందని ఆరోపిస్తూ, ఇప్పటికైనా ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని బుధవారం అంగన్వాడీ వర్కర్లు అండ్ హెల్పర్లు సిఐటియు ఆధ్వర్యంలో మదనపల్లె ఐసిడిఎస్ పీడీ కార్యాలయం వద్ద పొర్లు దండాలతో తమ నిరసనను వ్యక్తం చేశారు. కనీస వేతనం రూ. 26,000 ఇవ్వాలని, రిటైర్ అయిన అంగన్వాడీలకు రూ. 10 పెన్షన్ ఇవ్వాలని, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు గ్రాటిట్యూట్ మంజూరు చేయాలని, సంక్షేమ పథకాలు అందజేయాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రాజేశ్వరి, ప్రాజెక్టు అధ్యక్షురాలు మధురవాణి లు మాట్లాడుతూ అంగన్వాడీలు అట్టడుగు స్థాయి పేద ప్రజల సేవలో నిత్యం నిమగ్నమై ప్రభుత్వం అందించే ప్రతి పథకాన్ని వారి దగ్గరికి చేర్చడం జరుగుతోందన్నారు. అయితే అంగన్వాడీలకు మాత్రం ప్రభుత్వం కేవలం గౌరవం వేతనంతో సరిపెడుతూ ప్రభుత్వ సంక్షేమాలు అందనీయకుండా తీవ్ర నిస్పృహ నిరాశలకు గురిచేస్తున్నారని ఆరోపించారు. పరుగుతున్న ధరలకు అనుగుణంగా తమ వేతనాలను రూ. 26000 పెంచాలని, గౌరవ వేతనం మాకొద్దు ప్రభుత్వ వేతనమే ముద్దు అంటూ తాము ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వానికి విన్నవిస్తున్న పెడచెవిన పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ డిమాండ్ల సాధన కోసం శాంతియుతంగా రిలేదీక్షలు చేపడుతున్నామని, మా అవేదన ను గుర్తించి హామీలను నెరవేర్చాలన్నారు.

నిర్లక్ష్యం చేస్తే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని మార్చి 2న చలో విజయవాడ పేరిట మహా ధర్నాను నిర్వహించి తమ డిమాండ్లను సాధించుకుంటామన్నారు. అప్పటికి ప్రభుత్వం అంగన్వాడీలను నిర్లక్ష్యం చేస్తే మరో సమ్మెకు పిలుపునిచ్చేందుకు వెనుకాడమని హెచ్చరించారు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజులు మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను తాము నెరవేరుస్తామంటూ గతంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు అంగన్వాడీల సమ్మె వద్దకు వచ్చి మద్దతిచ్చిన విషయాన్ని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ కార్యదర్శి గంగాదేవి, సభ్యులు శ్యామల, విజయలక్ష్మి, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కొమ్మెర ఘటన పై..మాదిగల ఐక్యవేదిక కొవ్వొత్తుల ర్యాలీ

**వెల్దండ,ఫిబ్రవరి 25,మన సాక్షి:**



నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామ జాతరలో దాడి చేసి పసికందు మృతికి కారణమైన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని వెల్దండ మండల మాదిగల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. వెల్దండ మండల కేంద్రం నుంచి హైదరాబాద్ శ్రీశైలం జాతీయ రహదారి వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం ముందు పసికందు ఆత్మకు శాంతి చేకూరాలని ఆశిస్తూ మౌనం పాటించి పసికందు మృతికి కారణమైన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని మాదిగల ఐక్యవేదిక నాయకులు తీవ్రంగా ఖండించారు. అదేవిధంగా.. గుండాల గ్రామంలో సర్పంచ్ జక్కుల శిరీష వెంకటేష్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక అధ్యక్షులు దూళ్ల సామెల్, ఉపాధ్యక్షులు మంగళగిరి శ్రీను, ప్రధాన కార్యదర్శి మునగల్ శెట్టి మల్లేష్, ప్రచార కార్యదర్శి ఈదులపల్లి శ్రీనివాసులు, పోలే అశోక్, నాయకులు జంగిలి ఆనంద్, జంగిలి నిరంజన్, ముదిగొండ రమేష్, మాజీ ఎంపిటిసి లింగం, కొప్పు శ్రీను, పాత్రికేయులు దాసరి బద్రి, మీడియా కన్వీనర్ దండు జగన్, ఈదులపల్లి లక్ష్మణ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ

**కొల్చారం, ఫిబ్రవరి 25,మన సాక్షి:**



ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణను పర్యవేక్షించే క్రమంలో మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ బుధవారం పరీక్షల తొలి రోజున కొల్చారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షా హాళ్లలో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల పనితీరును, పరీక్షల నిర్వహణ విధానాన్ని నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు వివరాలను ఆరా తీశారు. నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలోనే ప్రశ్నాపత్రాలను తెరిచారా లేదా అన్నది పరిశీలించారు. సీసీటీవీ నిఘా మధ్య ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పరీక్షలు నిర్వహిస్తున్నారా అనే విషయాన్ని పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి సదుపాయం, మెడికల్ కిట్‌తో ఏఎన్ఎం అందుబాటులో ఉండటం, టాయిలెట్ వసతులు వంటి మౌలిక సదుపాయాలను కూడా పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్షలు పూర్తైన వెంటనే ఆన్సర్ షీట్లను తగిన పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత కేంద్రాలకు సురక్షితంగా తరలించాలని సూచించారు. ఎలాంటి కాపీయింగ్‌కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకతతో, పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ తనిఖీలో సంబంధిత పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్, అధికారులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ సత్తా చూపిస్తాం..!

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 25,మన సాక్షి:**



తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు సమక్షంలో కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ మాధవరం కాంతారావు,బీజేపీ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో నాంపల్లి బీజేపీ పార్టీ కార్యాలయంలో బాలానగర్ డివిజన్ ఇంద్రనగర్ కి చెందిన అత్తికారి మల్లేష్,అర్జున్,రాజులు, సురేందర్, బాలస్వామి ముదిరాజ్, కుమార్ గౌడ్,అనిల్,నాగరాజు, వినోద్ సాగర్,నాగరాజు సాగర్ బిజెపి పార్టీతీర్థం పుచ్చుకోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి బాలానగర్ డివిజన్ జనరల్ సెక్రటరీ ఎర్రోళ్ల మధు ఆధ్వర్యంలో యువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కిరణ్,సీనియర్ నాయకులు జీడిమెట్ల రమేష్, శంకర్ రెడ్డి,సురేందర్ రెడ్డి,కొత్తూరు రమేష్,శివరంజని,రూప,బల్వీందర్ సింగ్,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు

# ప్రత్యామ్నాయం చూపకుండా పేదల ఇళ్ల కూల్చివేత దారుణం

ఖమ్మం, ఫిబ్రవరి 25,మన సాక్షి:



పేదల సంక్షేమమే ధ్యేయమని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వ అసలు స్వరూపం ఖమ్మం నగరంలో బయటపడిందని భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అన్నారు. ఖమ్మం అంబేద్కర్ భవనంలో తలదాచుకుంటున్న భూదాన్ నిర్వాసితులను భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు కలసి పరామర్శించారు. వారి దీనస్థితిని చూసి చలించిపోయిన నాయకులు ,బాధితుల బాధలను అడిగి తెలుసుకున్నారు.

నిరుపేదలను ఇలా అర్థాంతరంగా గెంటివేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ కష్టకాలంలో భారతీయ జనతా పార్టీ వారికి పూర్తి అండగా ఉంటుందని, ఎవరూ అధైర్యపడవద్దని ఆయన బాధితులకు కొండంత భరోసా కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గూడు లేని నిరుపేదలు గత 14 సంవత్సరాలుగా భూదాన్ కాలనీలో నివాసం ఉంటున్న ఇళ్లను, వారికి ఎలాంటి ప్రత్యామ్నాయం చూపకుండా రాత్రికి రాత్రే అధికారులు నిర్దాక్షిణ్యంగా కూల్చివేయడం దారుణమైన విషయం అన్నారు. కారుణ్యం లేకుండా చేసిన ఈ అమానుష చర్యతో పసిపిల్లలు, వృద్ధులతో సహా వందలాది మంది అభాగ్యులు కట్టుబట్టలతో రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. పద్నాలుగేళ్లుగా ఒకే చోట స్థిరపడి, రోజువారీ కూలి చేసుకుంటూ బతుకుతున్న వారిని కనీస మానవత్వం లేకుండా ఎలా గెంటివేస్తారని ఆయన ప్రశ్నించారు. పేదలకు ఇళ్లు కట్టించి ఇవ్వాల్సిన ప్రభుత్వమే, ఉన్న ఆ కాస్త గూడును లాక్కోవడం దారుణమన్నారు. ఆక్రమణల పేరుతో ఇళ్లు కూల్చేముందు వారికి కనీస పునరావాసం కల్పించాలన్న సోయి అధికారులకు లేకపోవడం సిగ్గుచేటన్నారు. ఈ పరామర్శ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నున్నా రవికుమార్, గుత్తా వెంకటేశ్వర్లు, నాయుడు రాఘవరావు, వీరవల్లి రాజేష్, వీరంరాజు, విజయరాజు, గడిల నరేష్ , వాకదాని రామకృష్ణ , శ్రీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘం నూతన భవన నిర్మాణానికి భూమి పూజ



వెల్దండ,ఫిబ్రవరి 25,మన సాక్షి:

ఇందిరా మహిళా శక్తి సంఘం నూతన భవనానికి కుప్పగండ్ల సర్పంచ్ ముక్తాల రమేష్ భూమి పూజ చేశారు. మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, కల్వకుర్తి ఎమ్మెల్యే అసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో గ్రామానికి రెండు మహిళా సంఘం భవనాలు మంజూరయ్యాయని ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అందులో భాగంగా బుధవారం గొల్లోనిపల్లి గ్రామంలో ఇందిరా మహిళా శక్తి సంఘం భవనానికి సర్పంచ్ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పద్మ, వార్డు సభ్యులు దున్న సుమతమ్మ, స్వాతి శివరాజ్, ఏఈ సురేందర్ రెడ్డి, నాయకులు దేరంగుల జంగయ్య, మహేష్, యాదయ్య, హుస్సేన్, శ్రీను ,లక్ష్మయ్య, రాజేష్ రెడ్డి ,వెంకటయ్య, ప్రభాకర్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణి



గోదావరిఖని టౌన్,ఫిబ్రవరి 25, మన సాక్షి:

మల్యాపూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మల్యాపూర్ నివాసి చిలుముల సుధాకర్ పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కళావతి పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు సహాయం చేసిన సుధాకర్ ను అభినందించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయురాలు త్రివేణి చిలుముల సుధాకర్ తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు



వెల్దండ,ఫిబ్రవరి 25,మన సాక్షి:

వెల్దండ మండల కేంద్రంలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. వెల్దండ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆదర్శ విద్యాలయంలో ఇంటర్మీడియట్ పతన సంవత్సర ప్రశాంతంగా జరిగాయి. 154 మంది విద్యార్థులకు ముగ్గురు విద్యార్థులు హాజరయ్యారని, ఇదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 160 మంది విద్యార్థులకు గాను 156 మంది విద్యార్థులు హాజరయ్యారని పరీక్షల నిర్వహణ అధికారులు గోపాలరావు, మంజుల,వెంకన్న, తిరుపతయ్యలు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎస్ఐ కురుమూర్తి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాయాలి

ఖమ్మం, ఫిబ్రవరి 25,మన సాక్షి:



జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్ష మొదటి రోజు ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. జిల్లా కలెక్టర్, గాంధీచౌక్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసి, పరీక్ష జరుగుతున్న తీరు, పరీక్షా కేంద్రం నిర్వహణ విధానం, ప్రశ్నపత్రాల భద్రత, హాల్ టికెట్ల పరిశీలన ప్రక్రియలను ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహిస్తూ, విద్యార్థు లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని అన్నారు. పరీక్ష సిబ్బంది తమ విధులను నిబద్ధతతో, భాధ్యతగా నిర్వహించాలని, ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. మొదటి రోజు ఇంటర్ మొదటి సంవత్సరం ద్వితీయ భాష పేపర్-1 పరీక్షకు జనరల్, ఒకేషనల్ కలిపి 18 వేల 258 మంది హాజరు కావాల్సి ఉండగా, పరీక్షకు 17 వేల 667 మంది హాజరు కాగా, 591 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారన్నారు. ఎక్కడా మాల్ ప్రాక్టీస్ నమోదు కాలేదని, మొదటి రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగిందని కలెక్టర్ వెల్లడించారు. జిల్లా కలెక్టర్ పరీక్షా కేంద్రం తనిఖీ సమయంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు,సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

## పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్ ఫిబ్రవరి 25,మన సాక్షి :

జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు బుధవారం ప్రారంభమైన నేపథ్యంలో పలు పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తనిఖీ చేశారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ( ఆర్ట్సుఅండ్ కామర్స్) ముకరంపురాలోని నారాయణ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఇంటర్ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలను, సీసీ కెమెరా వ్యవస్థను పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతం, హాల్ టికెట్ల తనిఖీ, బందోబస్తు ఏర్పాట్లు తదితర విషయాలపై ఆరా తీశారు. ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాసేలా చూడాలని అన్నారు. మాల్ ప్రాక్టీస్ కి ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జవాబు పత్రాల రవాణాకు పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్షలు పూర్తయ్యేంతవరకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూడాలని అన్నారు. ఒకేషనల్ కోర్సులు కలుపుకొని జిల్లాలో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు 15,389 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా మొదటిరోజు 400 మంది గైర్హాజరయ్యారు. 14,989 మంది పరీక్షలు రాశారు. మాల్ ప్రాక్టీస్ వంటి ఘటనలు ఏమీ చోటు చేసుకోలేదు.

## వంద శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలి

మందమర్రి రూరల్,ఫిబ్రవరి 25, మన సాక్షి:



నూరు శాతం ఇంటి పన్నులు ఈనెల 28వ తేదీ లోపు పూర్తి చేయాలని బుధవారం గ్రామ పంచాయతీలను సందర్శించిన ఎం.పీ ఓ సత్యనారాయణరెడ్డి పంచాయతీ కార్యదర్శులకుతగు సూచనలు చేశారు గ్రామంలో పెండింగులో ఉన్న ట్రేడ్ లైసెన్సులకు సంబంధించిన షాపు యజమానులతో మాట్లాడి వెంటనే రెన్యువల్ చేయించాలని సూచించారు అలాగే 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని తెలియజేశారు ఆర్ టి ఐ దరఖాస్తులను దరఖాస్తారులు కోరిన సమాచారాన్ని అందజే సి మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి ఒక కాపీ సమర్పించాలని ఆదేశించారు గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ కార్యక్రమాలను నిర్వహించి ఎక్కడ కూడా ప్లాస్టిక్ వ్యర్థాలను లేకుండా శుభ్రం చేయాలని అన్నారు నర్సరీల నిర్వహణపై ప్రత్యేక చొరవ వహించి జెర్మినేషన్ వందశాతం ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. పంచాయతీకి సంబంధించిన అన్ని రికార్డులను ఎప్పటికప్పుడు పూర్తి చేసి బిల్లులను క్రమపద్ధతిలో ఉంచాలన్నారు.

## జిఐతో పేట చేనేతకు మరింత గుర్తింపు

నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 25, మన సాక్షి:




భౌగోళిక సూచిక జి ఐ ద్వారా నారాయణపేట చేనేతకు మరింత గుర్తింపు లభిస్తుందని చేనేత సి ఈ ఓ తేజస్ అన్నారు. అధికృత యూజర్ ఏజెన్సీ శిబిరం ద్వారా బుధవారం నారాయ ణపేటలో నేషనల్ హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్, ప్రాంతీయ కార్యాలయం హైదరాబాద్ ఆధ్వర్యంలో, జౌళి మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం, చేనేత అభివృద్ధి కమిషనర్ కార్యాలయం ఆధ్వర్యంలో, భౌగోళిక సూచిక జి ఐయూజర్ అధికరణ శిబిరంను ఎస్ ఆర్ గార్డెన్స్ లో నిర్వహించారు. ఈ శిబిరం యొక్క ప్రధాన ఉద్దేశ్యం వివరిస్తూ తేజస్ మాట్లాడుతూ స్థానిక చేనేత కార్మికులకు భౌగోళిక సూచిక సర్టిఫికేట్ పొందడం యొక్క ప్రాముఖ్యతను తెలిపారు. నమోదు ప్రక్రియలో వారికి మార్గదర్శనం చేశారు. వారు మాట్లాడుతూ నారాయణ పేట్ చేనేత చీరలు యొక్క గొప్ప వారసత్వాన్ని కాపాడుతూ ఆధునిక బ్రాండింగ్, మార్కెటింగ్ అవకాశాలను స్వీకరించ దానికి తమ కట్టుబడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజినల్ ఇన్చా ర్జి బిఎస్ గణేష్ ,అసిస్టెంట్ డైరెక్టర్ బాబు,టెక్నికల్ స్టాఫ్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## వెల్దండలో గద్దర్ విగ్రహావిష్కరణ గోడపత్రిక విడుదల

వెల్దండ,ఫిబ్రవరి 25,మన సాక్షి:



వెల్దండ మండల కేంద్రంలో ప్రజా గాయకుడు గద్దర్ విగ్రహావిష్కరణ గోడపత్రిక విడుదల చేశారు. కల్వకుర్తి పట్టణంలో మార్చి 8న ప్రజా గాయకుడు గద్దర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం చేపట్టనున్నారు. అందులో భాగంగా వెల్దండ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం విగ్రహావిష్కరణకు సంబంధించిన గోడపత్రికను వివిధ పార్టీల నాయకులు విడుదల చేశారు. గద్దర్ విగ్రహావిష్కరణలో పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు పాల్గొనాలని గద్దర్ విగ్రహావిష్కరణ కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విగ్రహావిష్కరణ కమిటీ సభ్యులు, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు జంగిలి నిరంజన్, కళాకారుడు బొజ్జయ్య, ఈదులపల్లి శ్రీనివాసులు, నారాయణ, వార్డు సభ్యులు సిరసనగండ్ల శేఖర్, నాగేష్, పరమేశ్వర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## లొంగుబాటుకు సహకరించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు

మంగపేట, ఫిబ్రవరి 25,మన సాక్షి:



మన్యంసీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు గొప్ప వీరయ్య, మంగపేట మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాల్వపల్లి గ్రామ వాసి బడే దామోదర్ అలియాస్ చొక్కారావు మంగళవారం రోజున రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో రాష్ట్ర డిజిపి ఎదుట లొంగిపోయినందుకు జనజీవన స్రవంతిలో కలిసినందుకు ఆదివాసి సమాజం ఆదివాసి సంఘాలు సంతోషం వ్యక్తం చేస్తూ ఆయన ప్రస్థానం కాల్వపల్లి గ్రామంలో మొదలుపెట్టి పదొవ తరగతి పస్రా గ్రామం హైస్కూల్లో 1994 సంవత్సరంలో చదువుకొని ఇంటర్మీడియట్ గోవిందరావుపేట లో ఫస్ట్ ఇయర్ చదువుతుండగా రాడికల్ విప్లవ భావాలకు ఆకర్షితుడై1995 సంవత్సరంలో పీపుల్స్ వార్ గ్రూపులో చేరారు నేటికీ 30 సంవత్సరాల మావోయిస్టు ఉద్యమంలో అంచలంచెలుగా ఎదిగి ఎన్నో వడుదుడుగులను ఎదుర్కొని నిస్వార్థంగా నమ్ముకున్న సిద్ధాంతం కొరకు పనిచేసి మంగళవారం రోజున రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో రాష్ట్ర డిజిపి ఎదుట లొంగిపోయినందుకు. జనజీవన స్రవంతిలో కలిసినందుకు ఆదివాసి సంఘాలుగా సంతోషం వ్యక్తం చేస్తూ అదే స్ఫూర్తి తో ప్రజా ఉద్యమాలు చేసి ప్రజలను చైతన్యం తేవాలని కోరుకుంటూ ఈ కార్యక్రమంలో మన్య సీమ జిల్లా నాయకులు, తొలేం నరసింహారావు, ఆక తిరుమలరావు, తోలేం సుధాకర్, చాద హరిబాబు, మన్యసీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ మంగపేట మండలం అధ్యక్షుడు తాటి నాగరాజు, జబ్బ నరేష్, తదితరులు పాల్గొన్నారు

## డిఫాల్ట్ రైస్ మిల్లుల పై క్రిమినల్ కేసుల నమోదు

ఖమ్మం, ఫిబ్రవరి 25,మన సాక్షి:



ప్రభుత్వానికి సంబంధించిన ధాన్యం కస్టమ్ మిల్లింగ్ (సిఎంఆర్)లో ఒప్పంద నిబంధనలు ఉల్లంఘించి, ప్రభుత్వానికి చెల్లించాల్సిన బకాయిలను చెల్లించకుండా డిఫాల్ట్ చేసిన రైస్ మిల్లులపై క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం రూరల్ మండలం మంగలగూడెం గ్రామంలోని శ్రీ సత్యనారాయణ సిల్కీ సార్టెక్స్ రైస్ మిల్ యాజమాన్యం 2021--22 ఖరీఫ్, 2022--23 ఖరీఫ్, రబీ,2023--24 ఖరీఫ్ సీజన్లలో ప్రభుత్వానికి బియ్యం అందజేయడంలో విఫలమై 9.49 కోట్ల రూపాయలు అసలు బకాయి కలిగి ఉండగా, పెనాల్టీలతో కలిపి 13.84 కోట్ల వరకు డిఫాల్ట్ చేసినట్లు తెలిపారు. ఈ మిల్లు మేనేజింగ్ భాగస్వామి కన్నేటి జ్యోతి, భాగస్వామి మామిడాల మానసపై ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్లో ఎఫ్.ఐ.ఆర్. నెం. 129/2026 నమోదు చేయబడిందని అన్నారు. అలాగే నేలకొండపల్లి మండలం రాయిగూడెం గ్రామంలోని వెంకటేశ్వర రైస్ మిల్ 2022--23 ఖరీఫ్, రబీ సీజన్లలో 7.59 కోట్ల అసలు బకాయి కలిగి ఉండగా, పెనాల్టీలతో కలిపి 10.88 కోట్ల వరకు డిఫాల్ట్ చేసినట్లు తెలిపారు. ఈ మిల్లు యజమాని మేకల రామారావుపై నేలకొండపల్లి పోలీస్ స్టేషన్లో ఎఫ్.ఐ.ఆర్. నెం. 47/2026 నమోదు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ ధాన్యం, నిధుల పరిరక్షణలో రాజీ పడబోమని, డిఫాల్ట్ చేసే మిల్లర్ల పై చట్టపరమైన కఠిన చర్యలు కొనసాగుతాయని అదనపు కలెక్టర్ హెచ్చరించారు. బకాయిల వసూలు చర్యలు వేగవంతం చేయడంతో పాటు సంబంధిత శాఖల ద్వారా తదుపరి విచారణ కొనసాగుతున్నదని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.

## ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఎస్సైకి సన్మానం

వెల్దండ ఫిబ్రవరి 25 ,మన సాక్షి:



వెల్దండ మండలంలోని శ్రీ సేవాలాల్ ఆటో యూనియన్ నూతన కమిటీ అధ్యక్షులు పోలే తిరుపతయ్య, ఉపాధ్యక్షులు పకాడి అంజయ్య ల ఆధ్వర్యంలో వెల్దండ ఎస్సై కురుమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో బుధవారం ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై కురుమూర్తి మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్లు అందరూ సరైన పత్రాలు అందుబాటులో ఉంచుకొని ఇన్సూరెన్స్,ఫిట్నెస్ చేయించుకోవాలని, ప్రతీ ఒక్కరూ తప్పకుండా ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సముద్రాల లింగయ్య, కోశాధికారి శ్రీను నాయక్, రామాంజనేయులు, సలహాదారులు లాలయ్య, లక్ష్మణ్ నాయక్, చంద్యానాయక్, శివ నాయక్, పోలే రాజు, ప్రవీణ్, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆకాష్ కుటుంబానికి రూ:4 లక్షల చెక్కు అందజేత



**కేతేపల్లి, ఫిబ్రవరి 25,మన సాక్షి:**

భువనగిరి మైనార్టీ స్కూల్లో నీటి గుంతలో పడి చనిపోయిన బంధనాదం ఆకాష్ కుటుంబానికి, టిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు బొజ్జ అరవింద్ రూ:4 లక్షల రూపాయల చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేతేపల్లి మండలంలోని రాయపురం గ్రామానికి చెందిన బంధనాదం ఆంథోని రాజు కుమారుడు బంధ నాదం ఆకాష్ భువనగిరి మైనార్టీ స్కూల్లో చదువుతూ, నీటి గుంతలో పడి చనిపోయాడని, ఆంతోని రాజు కుటుంబానికి న్యాయం జరిగే విధంగా, నకరికల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో రాయపురం బి ఆర్ఎస్ పార్టీ నాయకులను వెంటబెట్టుకొని, మైనార్టీ స్కూల్ యాజమాన్య తీరును నిరసిస్తూ గతంలో ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించామని అన్నారు. స్పందించిన భువనగిరి మైనార్టీ స్కూల్ యాజమాన్యం 4 లక్షల రూపాయల చెక్కును ఆకాష్ కుటుంబానికి ఇవ్వడం జరిగిందని, ఆకాష్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చే విధంగా హామీ ఇచ్చారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచి పసల ప్రేమ్, కాల జోజప్ప, వార్డ్ మెశీబర్ మాధాను ఆంథోని, తదితరులు పాల్గొన్నారు.

# రూఫ్ టాప్ సోలార్ సిస్టం పనులను త్వరగా పూర్తి చేయాలి

**నల్లగొండ,ఫిబ్రవరి 25,మన సాక్షి:**

నల్గొండ జిల్లాలో పైలెట్ పద్ధతిన ఎంపిక చేసిన గ్రామాలలో గృహ జ్యోతి లబ్ధిదారులకు అమలు చేస్తున్న "రూఫ్ టాప్ సోలార్ సిస్టం" ఏర్పాటు పనులను మార్చి మొదటి వారంలోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. బుధవారం అయన నల్గొండ జిల్లా, కనగల్ మండలం, కనగల్ గ్రామంలో టి ఎస్ రెడ్ కో ఆధ్వర్యంలో గృహజ్యోతి లబ్ధిదారులకు అమలు చేస్తున్న "రూఫ్ టాప్ సోలార్ సిస్టం" పనులను పరిశీలించారు. కనగల్ మండలంలో, కనగల్ గ్రామంలో 292 మంది గృహ జ్యోతి లబ్ధిదారులు ఉండగా, వీరికి రూఫ్ టాప్ సోలార్ సిస్టం ఏర్పాటు చేసేందుకు పైలట్ పద్ధతిన ఎంపిక చేయడం జరిగింది. అంతేకాక జిల్లాలోని అనుముల మండలం అనుముల, దేవరకొండ మండలం ముదిగొండ గ్రామాలలో సైతం పైలెట్ పద్ధతిన "రూఫ్ టాప్ సోలార్ సిస్టం" ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 81 గ్రామాలలో ఈ పథకం అమలు చేయనుండగా, నల్గొండ జిల్లాలో మూడు గ్రామాలు ఇందుకు ఎంపిక కాబడ్డాయి. ఈ మూడు గ్రామాలలోని గృహ జ్యోతి లబ్ధిదారుల ఇళ్లపై రెండు కిలోవాట్ల " రూఫ్ టాప్ సోలార్ సిస్టం" ఏర్పాటు చేస్తారు. ముందుగా ఎంపిక చేసిన లబ్ధిదారుల గృహాలపై "రూఫ్ టాప్ సోలార్ సిస్టం" ఏర్పాటు చేసేందుకు ఉన్న అనుకూలతను అధికారులు సర్వే నిర్వహించి అనంతరం "రూఫ్ టాప్ సోలార్ సిస్టం" ఏర్పాటు చేయనున్నారు. రెండు ,మూడు రోజుల్లో పైన పేర్కొన్న మూడు గ్రామాలలో సర్వే పూర్తయిన వెంటనే" రూఫ్ టాప్ సోలార్ సిస్టం" ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటుండగా, కనగల్ గ్రామంలో ఇదివరకే 77 ఇళ్లపై "రూఫ్ టాప్ సోలార్ సిస్టం" ఏర్పాటు చేసే పనులు మొదలయ్యాయి. రూఫ్ టాప్ సోలార్ సిస్టం" ఏర్పాటు వల్ల గృహజ్యోతి లబ్ధిదారులకు సోలార్ ద్వారా విద్యుత్తు అందుతుంది. రైతులు ఎవరైనా ఇతర ప్రాంతాలలో ఉన్నట్లయితే వారికి ఫోన్ ద్వారా సమాచారం అందించి ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా చూడాల్సిందిగా సర్పంచ్ మురళీధర్ తో కోరారు. జిల్లా కలెక్టర్ వెంట రెడ్ కో జిల్లా మేనేజర్ సంతోష్,ట్రాన్స్కో ఏఈ ఆర్ ఎన్. జె. కుమార్, తహసిల్దార్ పద్మ, ఎంపీడీవో వేద రక్షిత, సెక్రటరీ వీరబాబు, తదితరులు ఉన్నారు.



## ప్రాథమిక పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్



**హాలియా,ఫిబ్రవరి 25,మన సాక్షి:**

హాలియా పట్టణ కేంద్రంలో మండలపరిషత్ ప్రాథమిక పాఠశా లను బుధవారం జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల మరుగుదొడ్లు, తాగునీటి కొళాయిలు ,తరగతి గదులు, పరిసరాలను పరిశీలిం చారు. తాగునీటి కుళాయిల ద్వారా నీరు రాకపోవడం గమనించి ఎప్పుడు తాగునీరు సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని హెడ్మాస్టర్ ను ఆదేశించారు. అదేవిధంగా నల్లాల ద్వారా ఏర్పడ్డ లీకేజీలను వెంటనే అరికట్టాలని చెప్పారు. పాఠశాల టాయిలెట్లు ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని, ప్రతిరోజు మూడుసార్లు టాయిలెట్లు శుభ్రం చేయించాలన్నారు. టాయిలెట్లలో చీకటి ఉందని వెంటనే బల్బులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. టాయ్ లెట్లతో లతోపాటు, పాఠశాల పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు విద్యతో పాటు, వ్యక్తిగత పరిశుభ్రతను బోధించాలని, పాఠశాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగతంగా వారు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాలకు వచ్చిన ఫర్నిచర్ ను తక్షణమే వినియోగంలో తీసుకురావాలని చెప్పారు. అనంతరం జిల్లా కలెక్టర్ తరగతి గదులలోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ రెడ్ కో ద్వారా పైలెట్ పద్ధతిన అనుముల గ్రామానికి మంజూరైన "రూఫ్ టాప్ సోలార్ సిస్టం" ఏర్పాట్లపై అడిగి తెలుసుకున్నారు. రూఫ్ టాప్ సోలార్ సిస్టం మంజూరైన గృహ జ్యోతి లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి "రూఫ్ టాప్ సోలార్ సిస్టం" ఏర్పాటు గురించి అడిగి ఫోటోలు తీసుకున్నారు. మీ ఇంటిపై "రూఫ్ టాప్ సోలార్ సిస్టం ఏర్పాటు చేస్తున్న విషయం తెలుసా అని ఆరా తీశారు. జిల్లా కలెక్టర్ వెంట హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్,రెడ్ కో జిల్లా మేనేజర్ సంతోష్, మున్సిపల్ కమిషనర్ ఏ. శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ రఘు, ట్రాన్స్కో తదితర శాఖల అధికారులు ఉన్నారు.

## గ్రామీణ ప్రాంత వైద్యుల సంఘం మండల కమిటీ ఏర్పాటు

**చివ్వెంల,ఫిబ్రవరి 25, మన సాక్షి:**

తెలంగాణ గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారం హక్కుల పరిరక్షణ సేవల మెరుగుదలకు కృషి చేయాలనే లక్ష్యంతో తెలంగాణ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం మండల కమిటీని ఘనంగా ఏర్పాటు చేశారు జిల్లా అధ్యక్షుడు పుప్పాల నరసింహ జోనల్ అధ్యక్షుడు కుమ్మరి వెంకన్న ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో కమిటీని ప్రకటించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సేవలందిస్తున్న వైద్యులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు సంఘం కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు గ్రామీణ వైద్యులకు అవసరమైన శిక్షణ గుర్తింపు భద్రత కల్పించేందుకు కృషి చేయనున్నట్లు చెప్పారు సంఘం బలోపేతానికి ప్రతి సభ్యుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మండల అధ్యక్షుడిగా యసారపు శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శిగా ఏ కృష్ణమూర్తి కోశాధికారిగా దామోదర్ వర్కింగ్ ప్రెసిడెంట్గా రవీందర్ ఉపాధ్యక్షులుగా రామచంద్రు మల్సూర్ నియమితులయ్యారు కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులు సంఘాన్ని మరింత బలోపేతం చేసి గ్రామీణ వైద్యుల ఐక్యతను పెంపొందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామీణ వైద్యులు పాల్గొని నూతన కమిటీకి అభినందనలు తెలిపారు.

## ఇచ్చిన మాట నెరవేర్చిన వార్డ్ కౌన్సిలర్..!

**హాలియా,ఫిబ్రవరి 25,మన సాక్షి:**



హాలియా మున్సిపాలిటీ 2వ వార్డు లో రోడ్లు పరిస్థితి అధ్వానంగ ఉండడంతో కాలని వాసులు ఇబ్బంది పడుతున్నారు. ఇట్టి విషయాన్ని ప్రచార సమయం లో 2వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అన్నపూర్ణ సైదులు దృష్టికి తీసుకువెళ్లడంతో వారు గెలిచిన వెంటనే చేపిస్తామని వార్డు ప్రజలకు హామీ ఇచ్చారు. గెలిచిన వెంటనే స్పందించి వారి సొంత నిధులతో మట్టి పోయించి రోడ్డుకు మరమ్మతులు చేపించారు. వార్డు ప్రజల సమస్యల పట్ల తక్షణమే స్పందించిన కౌన్సిలర్ నకిరేకంటి అన్నపూర్ణ సైదులు ను వార్డు ప్రజలు అభినందించారు. రోడ్ల మరమ్మత్తు పూర్తి కావడంతో వాహన దారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కుందూరు శ్యాంసుందర్ రెడ్డి, బాబుద్దిన్, మదన్ రెడ్డి, నాగరాజు, కృష్ణ, శేఖర్, సాజిద్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగుల హెల్త్ స్కీంల అమలు పట్ల హర్షం



**సూర్యాపేట,పిబ్రవరి 25,మన సాక్షి:**

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పూర్తి భద్రత భరోసా కల్పించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల ప్రమాద భీమా పథకం, క్యాష్ లెస్ ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్లు అమలుకు క్యాబినేట్లో నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని టీజీఓ అధ్యక్షులు, జేఏసీ జనరల్ సెక్రటరీ భూపాల్రెడ్డి, టీఎన్జఓ జనరల్ సెక్రటరీ దున్న శ్యాం, పీఆర్టీయు జిల్లా అధ్యక్షులు తంగెళ్ళ జితేందర్రెడ్డిలు అన్నారు. బుధవారం స్థానిక పీఆర్టీయు కార్యాలయంలో ఏర్పాటు చేసిన తెలంగాణ ఉద్యోగ ఉపాధ్యాయ జేఏసీ సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ భీమా పథకంతో సహజ మరణానికి 60యేళ్ళ వరకు ఉద్యోగులకు రూ 10లక్షలు, ప్రమాదంలో మరణిస్తే రూ 1.2కోట్లు ప్రమాద భీమా పరిహారం అందుతుందన్నారు. ఈ పథకంలో 5లక్షల 19వేల మంది రెగ్యూలర్ ఉద్యోగులతో పాటు 2లక్షల 38 వేల మంది పెన్షనర్లకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో డీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు పబ్బతి వెంకటేశ్వర్లు, టీపీటీఎఫ్ ప్రధాన కార్యదర్శి పుప్పాల వీరన్న, టీజీఓ జేఏసీ కో-చైర్మన్ భూక్యా పాండునాయక్, టీఎస్ సిపిఎస్ఇయు జిల్లా అధ్యక్షులు లక్కపాక ప్రవీణ్, జేఏసీ కోశాదికారి ఎన్.ఆకాష్వర్మ, టీజీఓ నాయకులు కె.నాగేందర్, డాక్టర్. ఎన్.గోపి, నందిపాటి రవి, ఎం.సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ




**సూర్యాపేట,ఫిబ్రవరి 25, మన సాక్షి:**

సూర్యాపేట నారాయణ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ బుధవారం తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రంలోని పలు తరగతి గదులలో పరీక్ష జరుగుతున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో కల్పించిన సౌకర్యాలను అడిగి అక్కడి పరిసరాలను పరిశీలించారు. సీసీ కెమెరాల నిఘాలో ప్రశ్నాపత్రాలను ఓపెన్ చేసి ఇన్విజిలెటర్లకు అందజేసే గదిని కలెక్టర్ పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో పరీక్షల నిర్వహణ సజావుగా ఉండేలా చర్యలు చేపట్టాలని, పరీక్షల నిర్వహణకు సంబంధించిన పలు సూచనలను కలెక్టర్ చేశారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకై అవగాహన

**తుంగతుర్తి,ఫిబ్రవరి 25, మన సాక్షి:**

తుంగతుర్తి పట్టణంలోని మెయిన్ రోడ్డు పై తెలంగాణ చౌరస్తాలో రోడ్డు భద్రత రోడ్డు ప్రమాదాల నివారణ పట్ల పట్టణ,పలు గ్రామాల ప్రజలకుచైతన్య సదస్సు ద్వారా వివరించిన ఎస్సై క్రాంతి కుమార్ పత్రిక సమావేశంలో మాట్లాడుతూ జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు జిల్లాలో వారం రోజులపాటు నిర్వహించనున్న రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం అరైవ్ అలైవ్ లో భాగంగా తుంగతుర్తి పోలీసుల ఆధ్వర్యంలో మండల పరిధిలో మెయిన్ రోడ్డు పై మండల ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై క్రాంతి కుమార్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను ప్రమాద మరణాలను నివారించడం కోసం ముందస్తు జాగ్రత్తలు అవగాహన మార్గమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజలు పలు గ్రామాల ప్రజల పోలీస్ బృందం పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**చింతపల్లి,ఫిబ్రవరి 25,మన సాక్షి:**



చింతపల్లి మండల పరిధిలోని తీదేడు గ్రామానికి చెందిన ఐతమోని సత్తయ్య అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి మృతుని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించారు. మృతదేహానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు , తన వంతుగా రూ:5,000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబానికి ధైర్యం చెప్పి, ఎలాంటి సహాయం అవసరమైన తాను అన్ని విధాలుగా ఆదుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట గ్రామ శాఖ అధ్యక్షుడు శివర్ల శంకర్, నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చింతకుంట్ల రాకేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నేలపట్ల మురళి, గుణమోని శ్రీనివాస్, గంటల నరేష్, ఐతమోని వెంకటయ్య,సందే బిక్షం,ఐతామోని భరత్ తదితరులు ఉన్నారు.

## విద్య,వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### - ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**వేములపల్లి, ఫిబ్రవరి 25, మన సాక్షి:**




ప్రజలందరికీ విద్య,వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం వేములపల్లి మండల కేంద్రంలోని ఆమనగల్లు గ్రామములో సూర్యాపేట లయన్స్ క్లబ్ సౌజన్యంతో యశోద హాస్పిటల్ డాక్టర్ల బృందంతో ఏర్పాటుచేసిన ఉచిత మెగా హెల్త్ క్యాంప్ ను లయన్స్ క్లబ్ చైర్మన్ మిర్యాల సుధాకర్ తో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రతి పేదవాడిని ఆదుకోవడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. నిరుపేదలను గుర్తించి వారికి సంక్షేమ ఫలాలను అందించడమే రేవంత్ సర్కార్ లక్ష్యమన్నారు. దాతృత్వం కు మిర్యాల సోదరులు రామ్మూర్తి సుధాకర్, వెంకటేశ్వర్లు నిలిచారని కొనియాడారు. మనం సంపాదించిన సంపదను ఇతరులకు పంచడంలో సంతృప్తి లభిస్తుందని అన్నారు. మారుమూల ప్రాంతాల్లోని పేదలకు వైద్య సేవలు అందించేందుకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం హర్షణీయమన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్య పరీక్షలు వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ చైర్మన్ మిర్యాల సుధాకర్ మాట్లాడుతూ ఈ ఉచిత మెగా హెల్త్ క్యాంపు లో సుమారు 300 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు ఇచ్చామని పేర్కొన్నారు. మెగా హెల్త్ క్యాంపు గ్రామ ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఏ ఆపద వచ్చిన గ్రామ ప్రజలకు అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఉచిత మెగా హెల్త్ క్యాంపుకు అనూహ్య స్పందన వచ్చిందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పిల్లల సందీప్, ఎలికంటి భరత్, ఉపసర్పంచ్ శాలెం రాజు, రామలింగేశ్వర దేవాలయ చైర్మన్ బ్రహ్మదేవర విద్యాసాగర్, లయన్స్ క్లబ్ డిస్టిక్ గవర్నర్ రేపాల మదన్మోహన్, ఐ హాస్పిటల్ చైర్మన్ దోసపాటి గోపాల్, సుధాకర్ పివిసి అధినేత మీలా మహాదేవ్,జిల్లా కోఆర్డినేటర్ గుడిపూడి వెంకటేశ్వర రావు, లయన్స్ క్లబ్ సభ్యులు మిర్యాల రామ్మూర్తి, వెంకటేశ్వర్లు, కొండ సంతోష్, రాచర్ల కమలాకర్, తోట శ్యామ్, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పరిశీలన

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 25, మన సాక్షి:**



పట్టణంలోని నిర్వహిస్తున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు,కాంట్రాక్టర్ తో మాట్లాడి పట్టణ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు సదుపాయంలోకి తీసుకొని రావాలని సూచించారు..

## రాష్ట్ర నాలుగో మహాసభ జయప్రదం చేయాలి

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 25, మన సాక్షి:**



తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని బుధవారం వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఫిబ్రవరి 28వ తేదీన వరంగల్లో తెలంగాణ మెడికల్ కాంటాక్ట్స్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మహాసభలు వరంగల్ పట్నంలో జరుగుతున్నాయని,ఈ మహాసభలకు మెడికల్ కాంట్రాక్ట్స్ ఎంప్లాయిస్ యూనియన్ సంబంధించిన సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని రాష్ట్ర నాలుగో మహాసభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఊట్కూరు శీను, సంఘమ అధ్యక్షులు కొండేటి నాగరాజు,నక్క శాంతి నాగమ్మ కళావతి దేవకి భాయ్ పూలమ్మ ఫరీదా తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.

## మరణిస్తే 20 లక్షల ప్రమాద భీమా చెల్లించాలి

**శివంపేట,ఫిబ్రవరి 25,మన సాక్షి:**

నిరంతరము ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పని చేస్తూ జర్నలిస్టులు గ్రామీణ ప్రాంతాల పేద జర్నలిస్టులు విలేకరులు సమస్యలను అధికారులు దృష్టికి తీసుకెళ్తూ కృషి చేస్తున్న వారి పట్ల ప్రభుత్వము స్పందించకపోవడం విచారకరమని శివంపేట మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్ అన్నారు. జర్నలిస్టులకు ప్రింటు ఎలక్ట్రానిక్ విలేకరులకు ప్రభుత్వ పట్టించుకోవడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు జర్నలిస్టులో ప్రమాదంలో మరణిస్తే 25 లక్షలు ఆర్థిక సాయం చెల్లించాలని. సహజంగా జర్నలిస్టులు మరణిస్తే 10:00 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించి వారి కుటుంబాలను ఆదుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి వారి సమస్యలను పరిష్కరించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు నిరంతరంగా ప్రభుత్వానికి ప్రజల మధ్య ప్రజల సమస్యలను స్పందిస్తూ పనిచేస్తున్న వారి సమస్యలను పరిష్కరించడం లేదని ఆయన అన్నారు కనీసం వారికి జర్నలిస్టులకు గౌరవ వేతనం కూడా లేదని స్వచ్ఛందంగా పనిచేస్తూ గ్రామీణ ప్రాంతాల విలేకరులు అప్పుల పాలయి నాన్న ఇబ్బందులతో మరణించిన సంఘటనలు ఉన్నాయని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి జర్నలిస్టుల కుటుంబాలకు పిఎఫ్ ఈఎస్ఐ పూర్తిగా ప్రభుత్వమే భరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టులో రాత్రి అనక పగలనక వృత్తిలో ఉండి ప్రమాదాల్లో అనారోగ్యంతో మరణించిన ప్రభుత్వాలు ఆదుకున్న దాఖలు లేవని ఆయన అన్నారు. వారి కుటుంబాలను ఆదుకునే వారి లేరని ఆయన అన్నారు వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి జర్నలిస్టులకు ప్రమాద బీమా 25 లక్షలు సహజంగా మరణిస్తే 15 లక్షలు చెల్లించి ఆదుకోవాలని ఆయన అన్నారు. వారి వెంట జర్నలిస్టుల సంఘాల నాయకులు కుమార్ స్వామి నాగరాజు. దేవరాజు తదితరులు ఉన్నారు

## అరుదైన శస్త్ర చికిత్స విజయవంతం

**నారాయణపేట టౌన్,ఫిబ్రవరి 25, మన సాక్షి :**

జిల్లా కేంద్రంలోని గీతా హాస్పిటల్ లో బుధవారం ఆధునిక ఇంటర్వెన్షనల్ రేడియాలజీ చికిత్స విజయవంతంగా నిర్వహించబడింది.తీవ్రమైన నొప్పితో కుడి దిగువ పొత్తికడుపు నొప్పితో బాధపడుతున్న ఒక యువతికి 5 ఐ 6 సెంటీమీటర్ల పరిమాణంలో ఉన్న పెద్ద ఓవేరియన్ సిస్టును డాక్టర్లు గుర్తించారు. టోర్షన్ ప్రమాదం ఉన్న నేపథ్యంలో అత్యవసర చికిత్స అవసరమైంది.ఈ సందర్భంలో ఇంటర్వెన్షనల్, రేడియాలజీ నిపుణుడు డాక్టర్ రవీందర్ లకావత్ ఆధ్వర్యంలో గీత హాస్పిటల్ లో అల్ట్రాసౌండ్ మార్గదర్శకత్వంలో ఓవేరియన్ సిస్టు ఆస్పిరేషన్ (ఆధునిక ఇంటర్వెన్షనల్ రేడియాలజీ ప్రక్రియ) శస్త్రచికిత్స అవసరం లేకుండా సురక్షితంగా విజయవంతంగా నిర్వహించారు.ఈ విధానం ద్వారా ఓపెన్ శస్త్రచికిత్స అవసరం ఉండదని, అతి చిన్న రంధ్రం ద్వారా సూక్ష్మ చికిత్స చేయబడుతుందని రవీందర్ లకాయత్ తెలిపారు. డే కేర్ విధానం తక్కువ ఖర్చుతో ఆధునిక వైద్యం త్వరితగతిన నొప్పి ఉపశమనం వేగవంతమైన కోలిక
ఆధునిక ఇమేజ్ గైడెడ్ మినిమల్లి ఇన్వేసివ్ చికిత్సలు ఇప్పుడు నారాయణపేట్ పరిసర గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని డా. రవీందర్ లకావత్ తెలిపారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్దాం..!

**రామసముద్రం, ఫిబ్రవరి 25,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలను,ఎన్డీఏ కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. బుధవారం రాజంపేట మండలం, హెచ్ చెర్లోపల్లె గ్రామం నందు నిర్వహించిన తెలుగుదేశం పార్టీ గ్రామసభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చమర్తి జగన్ మోహన్ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ సామాజిక న్యాయం అమలు చేసిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అనిఅంకితభావం కలిగిన కార్యకర్తలే,తెలుగుదేశం పార్టీ బలంఅని జగన్ మోహన్ రాజు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు,మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నే సుబ్బ నాయుడు , మన్నూరు సొసైటీ చైర్మన్ ముళ్ళగూరి సుబ్రహ్మణ్యం నాయుడు,టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్,మండల పార్టీ అధ్యక్షులు రవికుమార్ నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి జీ.వీ సుబ్బరాజు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొండూరు శరత్ కుమార్ రాజు,పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి ఎస్కే కరీమ్, హస్తివారిపల్లె రామ్మోహన్, జై కృష్ణంరాజు, రాజేష్,రామచందర్ రాజు, జగదీశ్వర్ రాజు,ఎల్ఐసి వెంకటరాజు,మాజీ అధ్యక్షులు సుబ్బరాజు నరసింహరాజు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రతి నీటి బొట్టు ఒడిసి పడదాం..!



**రామసముద్రం,పిబ్రవరి 25,మన సాక్షి:**

ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టి మన ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడంలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు.
బుధవారం మన్నూరు చెరువు గంగ హారతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి పార్టీ ముఖ్య నాయకులతో కలిసి గంగహారతి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ గత వైకాపా సర్కార్ పాపాలు మనకు శాపంగా మారాయని,వెంటిలేటర్ మీద ఉన్న ఆర్థిక వ్యవస్థని ఐసీయూలకు తెచ్చామని చమర్తి జగన్ మోహన్ రాజు వ్యాఖ్యానించారు. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ నీళ్లు పారించాలని చంద్రబాబు అనుకుంటే,జగన్ రెడ్డి మాత్రం రప్ప రప్ప అంటూ రక్తం పారించాలని చూస్తున్నారని,జగన్ పై చమర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ అధికారులు డి.ఈ జగదీష్, ఏఈ మధుసూదన్ రాజు,క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు,మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నే సుబ్బ నరసయ్య నాయుడు, మన్నూరు నీటి సంఘం అధ్యక్షులు రామచంద్రయ్య, మన్నూరు సొసైటీ చైర్మన్ ముళ్ళగూరి సుబ్రహ్మణ్యం నాయుడు,సొసైటీ డైరెక్టర్ బండారు రెడ్డి శేఖర్ గౌడ్,టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్, పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు అనసూయదేవి, మండల పార్టీ అధ్యక్షులు రవికుమార్ నాయుడు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొండూరు శరత్ కుమార్ రాజు,పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి ఎస్కే కరీమ్, హస్తివారిపల్లె రామ్మోహన్,జై కృష్ణంరాజు, రాజేష్,రామచందర్ రాజు, జగదీశ్వర్ రాజు,ఎల్ఐసి వెంకటరాజు,మాజీ అధ్యక్షులు సుబ్బరాజు నరసింహరాజు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భూసేకరణ,పునరావాస పనులు త్వరితగతిన చేపట్టాలి

**నల్లగొండ,ఫిబ్రవరి 25,మన సాక్షి:**



యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ కు సంబంధించిన పెండింగ్ భూ సేకరణ,పునరావాస పనులను త్వరితగతన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ భూసేకరణ పునరావాసం పై నిర్వహించిన సమావేశంలో యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ వల్ల భూములు కోల్పోయిన బాధితులకు ఇంకా ఇవ్వవలసిన నష్టపరిహారం, పునరావాస ప్రయోజనాలు ఆలస్యం లేకుండా వెంటనే అందించాలన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పరిహారం చెల్లింపులు కూడా పూర్తిచేయాలని అధికారులకు ఆదేశించారు.భూ సేకరణకు సంబంధించిన పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించి, ఆర్ఆర్ కాలనీలో మౌలిక వసతులు రహదారులు, తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ పూర్తి స్థాయిలో కల్పించాలని చెప్పారు.ప్రాజెక్ట్ పనులు వేగవంతం కావాలంటే భూ సేకరణ, పునరావాస ప్రక్రియ సమర్థవంతంగా జరగాల్సిన అవసరం ఉందన్నారు.బాధితులకు ప్రభుత్వం ప్రకటించిన అన్ని బెనిఫిట్స్ సమయానికి అందేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఈ. ఈ . జయరాం రెడ్డి , సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు హెల్మెట్ల పంపిణీ



**మాడుగులపల్లి, ఫిబ్రవరి 25,మన సాక్షి:**

వార్తా సేకరణలో నిరంతరం ప్రయాణించే జర్నలిస్టులు తమ ప్రాణ రక్షణ కోసం తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ సూచించారు. బుధవారం మాడుగులపల్లి మండల కేంద్రంలో ఎస్సై కృష్ణయ్య చౌరవతో, సర్పంచులు అరూరి నరేష్, అండం రేణుక యాదయ్యల ఆర్థిక సహకారంతో వర్కింగ్ జర్నలిస్టులకు హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జర్నలిస్టుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించిన పోలీస్ శాఖను, సహకరించిన సర్పంచులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు, పాత్రికేయులు పాల్గొన్నారు.

## ఆర్.డి.ఆర్ ఎస్సారెస్పీ కాలువకు రెండో దశ నీళ్ళు విడుదల

**తుంగతుర్తి,ఫిబ్రవరి 25, మన సాక్షి:**

తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలోని పలు మండలాలకు సోమవారం సాయంత్రం రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి శ్రీరామ్ సాగర్ ఆర్డిఆర్ ఎస్ ఆర్ ఎస్ పి రెండోదశ నీళ్ల కాలువల ద్వారా వారబందీ పద్ధతిలో తుంగతుర్తి నియోజకవర్గం విడుదల కావడం జరిగిందన్నారు.జిల్లా సరిహద్దులో ఉన్న కొడకండ్ల మండల కేంద్రంలోని బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ వద్ద సోమవారం గేట్లను ఎత్తి ఒక వెయ్యి 613 క్యూసెక్కుల నీళ్లను విడుదల చేశారు 0. 480 టిఎంసిల నేటి విడుదల సామర్థ్యం కలిగిన బయనవాగు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లో ప్రస్తుతం సుమారు 0.451 ఉన్నట్లు నీటిపారుదల అధికారులు తెలిపారు. తిరుమలగిరి డివిజన్ టు ఈ ఈ సత్యనారాయణ కె ఈ ఈ చంద్రశేఖర్లు మనస్సాక్షి ప్రతినిధితో మాట్లాడుతూ తెలిపారు. ఈ నెలాఖరు వరకు నేటి విడుదల జరుగుతుందని వారు తెలిపారు అలాగే వరంగల్ రూరల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం ప్రాంతంలో ఉన్న బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ద్వారా 1000 429 క్యూసెక్కుల నీళ్లు ద్వారా బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లోకి వస్తున్నాయని వార్తలు తెలిపారు. కావున రైతులు సాగునీటిని పొదుపుగా వాడుకొని కాలువల ద్వారా చెరువులు కుంటలను నింపుకోవాలని రైతులకు సూచించారు. మీకు రాబోయే రెండో నెలలో వేసవి కాలం బాగా ఎండలతో ఇబ్బందులు రాకుండా ముందు జాగ్రత్త చర్యగా మీ చెరువులను కుంటలను నింపుకొని మీ బావులలో బోర్లలో జలలు బాగా పెరిగే విధంగా చెక్ డ్యాములను నింపుకున్నట్లయితే మీకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉంటాయన్నారు.

## కార్మికుల సమస్యలపై కలెక్టరేట్ ముందు ధర్నా




**నల్గొండ,ఫిబ్రవరి 25, మన సాక్షి:**

నల్గొండ జిల్లాలో కలెక్టర్ కార్యాలయం ముందు బిఎంఎస్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. బి.ఎం.ఎస్ జిల్లా కార్యదర్శి అశోక్ రెడ్డి మాట్లాడుతూ ఒడిశాలోని పూరీలో జరిగిన 21వ అఖిల భారత మహాసభలు ఇచ్చిన పిలుపునకు ప్రతిస్పందనగా, భారతీయ మజ్దూర్ సంఘ్ (బిఎంఎస్) బుధవారం దేశవ్యాప్తంగా "నిరసన దినం"గా పాటిస్తున్నది. ఈ రోజున, వివిధ రంగాలు, పరిశ్రమలలో కార్మికులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచడానికి బిఎంఎస్ ప్రభుత్వం ముందు అనేక ముఖ్యమైన సమస్యలను నిరంతరం లేవనెత్తింది. అయితే, ప్రతిస్పందన మందకొడిగా ఉందని, తగిన పరిష్కారాలు లభించడం లేదని విచారం వ్యక్తం చేస్తున్నది. లక్షలాది మంది మధ్యన భోజన కార్మికులు, ఆశా కార్మికులు ఇప్పటికీ తక్కువ నామమాత్రపు వేతనాలను మాత్రమే పొందుతున్నారు. ఐదు దశాబ్దాల సేవ తర్వాత కూడా, అంగన్‌వాడీ కార్యకర్తలను ఇప్పటికీ స్కీమ్ వర్కర్లుగా మాత్రమే పరిగణిస్తున్నారు. బి ఎల్ ఐ ఏ ఎస్ ప్రభాకర్, బి ఎల్ ఐ ఏ ఎస్ సభ్యులు సైదులు ,వెంకన్న, అంజయ్య, లింగయ్య, వెంకటేశ్వర్లు, కృష్ణయ్య, శ్రీనివాస్, బి ఎం ఎస్ ఆర్ ఏ సభ్యులు పిల్లి వెంకట్, మహేష్, గిరి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్‌లో మోడల్ స్కూల్ విద్యార్థిని ప్రతిభ

**గుర్రంపోడు, ఫిబ్రవరి 25, మన సాక్షి :**



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 'సీఎం కప్' రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో నల్గొండ జిల్లా జట్టు అద్భుత విజయాన్ని అందుకుంది. ఈ విజేత జట్టులో సభ్యురాలిగా ఉన్న గుర్రంపోడు మోడల్ స్కూల్ విద్యార్థిని కె. అరుణజ్యోతి తన ప్రతిభతో అందరి ప్రశంసలు
అందుకుంటోంది.హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన ఈ పోటీల్లో నల్గొండ జిల్లా బాలికల జట్టు ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుని బంగారు పతకాన్ని సాధించింది. రాష్ట్ర స్థాయి పోటీల్లో రాణించి జిల్లాకు పేరు తీసుకువచ్చిన అరుణజ్యోతిని బుధవారం పాఠశాల ప్రిన్సిపల్ జి. రాగిణి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత విద్యార్థులు క్రీడల్లో రాణించడం గర్వకారణమని, అరుణజ్యోతి విజయం తోటి విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థులు అరుణజ్యోతిని అభినందిస్తూ భవిష్యత్తులో ఆమె మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## ఇంటర్ పరీక్షా కేంద్రాలు పరిశీలన

**నడిగూడెం, ఫిబ్రవరి 25, మన సాక్షి:**




నడిగూడెం మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కాలేజీలో జరుగుతున్న ఇంటర్ పరీక్షా కేంద్రాలను పరిశీలించిన ప్లేయింగ్ స్కాడ్ బృందం, ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రామకృష్ణారెడ్డి సి ఎస్ విజయ నాయక్, డివో రవికుమార్, గుంటుపల్లి శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

## నాలగేళ్లయినా ముగియని ఉక్రెయిన్ సంక్షోభం !

ప్రపంచంలో ఏ యుద్ధాలను తీసుకున్నా నష్టపోతున్నది ప్రజలే. ఆయా దేశాలు ఆర్థికంగా నష్టపోతున్నాయి. ప్రపంచ దేశాలను నష్టాల కుంపట్లో పడేస్తున్నాయి. రష్యా,ఉక్రెయిన్ యుద్ధం మొదలై నాలుగేళ్లు దాటింది. ఎందుకు యుద్ధం మొదలు పెట్టారో తెలియడం లేదు. అలాగని ముగింపు కూడా పలకడం లేదు. ఈ రావణ కాష్టం ఇప్పట్లో చల్లారేలా లేదు. అగ్రరాజ్యం తలచుకుంటే అంతే సంగతులని రష్యా నిరూపిస్తే... అమెరికా దానిని నిజం చేసింది. రష్యా బాటలోనే అమెరికా కూడా అడపాదడపా దాడులతో ప్రపంచాన్ని గుప్పిట పెట్టుకోవాలని చూస్తోంది. ట్రంప్ అధికారంలోకి వచ్చాక భౌతిక దాడులతో పాటు, ఆర్థిక దాడులతో ప్రపంచాన్ని బెంబేలెత్తిస్తున్నారు. ఇకపోతే ఒకప్పటి సోవియట్ యూనియన్‌లోని ఉక్రెయిన్ అధినేత జెలెన్‌స్కీ చేష్టల కారణంగా రష్యాతో కయ్యానికి దిగారు. పుతిన్, ఎలన్‌స్కీ ఇద్దరూ బాగానే ఉన్నారు. కానీ ఇరు దేశాల ప్రజలు తీరని సంక్షోభంలో కూరుకు పోయాయరు. వేలాదిమంది మృత్యువాత పడ్డారు. ఫిబ్రవరి 24వ తేదీతో ఉక్రెయిన్ యుద్ధం ఐదెయేట ప్రవేశించింది. దీనికి బాధ్యులైన నాటో కూటమి దేశాలు ఎలా, ఎప్పుడు ముగింపు పలుకుతాయో తెలియటం లేదు. నిజానికి ట్రంప్ కూడా ముగింపు చేసే సాహసం జరగడం లేదు. యుద్ధాలకు నేను ముగింపు పలుకుతున్నానని బీరాలు పలికిన ట్రంప్ ఈ యుద్ధాన్ని కూడా ఆపుతానని చెప్పినా, ఆ పని చేయలేక పోయారు. ఉక్రెయిన్ తాజా సంక్షోభానికి నాలుగేళ్లు నిండినప్పటికీ నిజానికి 2014 నుంచి ఈ అంతర్యుద్ధం కొనసాగుతున్నది. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ఐరోపా ఖండంలో దీర్ఘకాలం సాగిన పోరుగా ఇప్పటికే చరిత్రలో ఉక్రెయిన్ సంక్షోభం నమోదైంది. ఇది ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రపంచం మీద ప్రభావం చూపుతున్నది. ఏ దేశం కూడా ఎదుర్కోని తీవ్రమైన ఆంక్షలను రష్యా మీద నాటో కూటమి దేశాలు అమలు చేస్తున్నాయి. రష్యాతో వాణిజ్య లావాదేవీలు నిర్వహించే భారత్ తదితర దేశాల మీద కూడా అపరాధ పన్నుల విధింపు, ఇతర చర్యలు తీసుకుంటామని అమెరికా బెదిరిస్తున్న సంగతి తెలిసిందే. రష్యా నుంచి చమురు కొనకుండా చేసిన ట్రంప్ ఎలా పెత్తనం సాగిస్తున్నాడో గమనించవచ్చు. ఇప్పటి వరకు ఉక్రెయిన్ పోరులో రెండు దేశాలకు జరిగిన నష్టాల గురించి పరస్పరం అతిశయోక్తులు తప్ప నిజానిజాలు వెల్లడి కావటం లేదు. రెండు వైపులా 20 లక్షల మంది సైనికులు గాయపడటం లేదా మరణించి ఉంటారన్నది ఒక అంచనా. పన్నెండున్నర లక్షల మంది రష్యన్లు మరణించి నట్లు ఉక్రెయిన్ అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే సిఎస్ఐఎస్ అనే సంస్థ 3.25 లక్షల మంది మరణించటంతో సహా పన్నెండు లక్షల మంది రష్యా వైపు బాధితులు ఉన్నట్లు చెబుతున్నది. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ఏ పోరులోనూ ఇంత నష్టం జరగలేదు. తమకు వ్యతిరేకంగా నాటో విస్తరణ పేరుతో ఉక్రెయిన్‌కు సభ్యత్వ మిచ్చి తమ ముంగిటకు అణ్వాయుధాలను మోహరించాలన్న అమెరికా ఎత్తుగడలను వమ్ము చేస్తూ గతంలో తన ప్రాంతంగా ఉన్న క్రిమియా ద్వీపాన్ని రష్యా ఆ ఏడాది విలీనం చేసుకుంది. ఉక్రెయిన్ పాలకులు అప్పటి నుంచి రష్యన్లు మెజారిటీగా ఉన్న తమ డాన్‌బాస్ ప్రాంతంపై దాడులకు మిలిటరీని దించారు. దానికి వ్యతిరేకంగా ఆ ప్రాంతంలో తలెత్తిన తిరుగుబాటుకు రష్యా మద్దతు ఇచ్చింది. సైనిక చర్య ప్రారంభించి నప్పటి నుంచి నాలుగేళ్ల కాలంలో 26 శాతం ఉక్రెయిన్ ప్రాంతాన్ని తన ఆధీనంలోకి తెచ్చుకుంది. మెల్లమెల్లగా కొత్త ప్రాంతాలకు చొచ్చుకుపోతున్నది. ఈ నాలుగేళ్ల యుద్ధ పర్యవసానాలను పరిశీలిస్తే ఇది అంత తేలికగా ముగిసేలా లేదు. పుతిన్ కూడా వదిలేలా లేరు. ఇప్పుడున్న యథాతథ స్థితిలో పోరు ముగించటానికి తాము సిద్ధమేనని, అయితే డాన్‌బాస్ తూర్పు ప్రాంతంలో తమ మిలిటరీ అక్కడే ఉండాలని జెలెన్‌స్కీ పట్టుబడుతున్నాడు. ఉక్రెయిన్ తిరుగుబాటు ప్రాంతాలకు స్వాతంత్ర్యం ఇవ్వాలని, దాని మిలిటరీ బలం, ఆయుధాలను పరిమితం చేయాలని, మరేదేశ మిలిటరీ ఏ రూపంలోనూ ఉక్రెయిన్ గడ్డ మీద ఉండకూడదని పుతిన్ పునరుద్ఘాటిస్తున్నాడు. అయితే అమెరికా ప్రభావంలో ఉన్న జెలెన్‌స్కీ మాత్రం పాత సోవియట్ బంధాన్ని మరచి వ్యవహరించడమే యుద్ధానికి హేతువుగా గుర్తించాలి. ప్రస్తుతం రష్యా ఆధీనంలో ఉన్న ప్రాంతం పారిశ్రామికంగా, మిలిటరీ రవాణాకు కీలకమైన రైల్వేలు, రోడ్లు ఈ ప్రాంతంలోనే ఉన్నందున వాటిని వదులుకొనేందుకు పుతిన్ సిద్ధంగా లేడు. ఇకపోతే దాడుల కారణంగా ఉక్రెయిన్ జనాభా 4.2 కోట్ల మందిలో నాలుగో వంతు మంది ఇతర దేశాలకు తరలిపోయినట్లు చెబుతున్నారు. రష్యా ఆధీనంలోని ప్రాంతాలలో 50 లక్షల మంది నివశిస్తున్నారు. క్రిమియాతో సహా 26 శాతం భూ భాగాన్ని ఉక్రెయిన్ కోల్పోయింది. అయితే జెలెన్‌స్కీ దళాలు తిరిగి స్వాధీనం
చేసుకున్న ప్రాంతాలను తీసి వేస్తే ఆ మొత్తం 20 శాతానికి తగ్గినట్లు మరొక అంచనా. గత మూడు సంవత్సరాల్లో పెద్దగా రష్యన్లు ముందుకు పోలేదని మరి కొందరు చెబుతున్నారు.